# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 25, జనవరి 2024 | 16 పేజీలు


## రైల్వే కార్మిక కుటుంబాల...
# సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం



16లో..

-20 కోట్ల నిధులతో కాజిపేట స్టేషన్ అభివృద్ధి పనులు

-అమృత్‌భారత పనులను పరిశీలించిన రైల్వే జీఎం

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

రైల్వే కార్మికుల కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించ డంతో పాటు వారి సంక్షే మానికి పలు కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం

## తెలంగాణలో పార్టీ బలోపేతంపై
# కాంగ్రెస్ అదిష్టానం ఫోకస్



9 పేజీలో...

వివరాలు 9 లో..

సీఎం రేవంత్‌రెడ్డి

- నేడు హైదరాబాద్‌కు రానున్న ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్‌ఖర్గే
- సీఎం రేవంత్ అధ్యక్షతన ఎల్‌బి స్టేడియంలో సభ
- గ్రామాల నుండి భారీగా తరలిరానున్న కాంగ్రెస్ శ్రేణులు

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

తెలంగాణలో కర్ణాటక ఫార్ములాను పాటించి వ్యూహాత్మకంగా అడుగులు వేసి కాంగ్రెస్ అదిష్టానం తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం విధీతమే. పార్లమెంట్ ఎన్నికలతో పాటు లోకల్‌బడీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించేందుకు తెలంగాణపై కాంగ్రెస్ అదిష్టానం ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగానే నేడు హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో జరుగు గ్రామబూత్ లెవల్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్‌ఖర్గే, తెలంగాణ ఇంచార్జి.... హాజరుకానున్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కొంత మేరకు సఫలీకృతమయ్యారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం రేవంత్‌టీమ్, పారదర్శకమైన ప్రజాపాలన అందించడానికి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడానికి గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించిన విషయం తెలిసిందే. కాగా కోటికి పైగా ప్రజలు దరఖాస్తులు పెట్టుకోగా వాటి అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. కాగా దేశవ్యాప్తంగా ఏప్రిల్‌లో జరుగుతు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో ఉన్న 17



16 పేజీలో...

## ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్న...
# 9141 మంది విద్యార్థులు

అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవ త్సరం పరీక్షల ఏర్పాట్లపై బుధ వారం జిల్లా అద నపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 4360మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 4781మంది కాగా, మొత్తం విద్యార్థులు 9141మంది పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1నుంచి 15వరకు రెండు సెషన్లలో ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు జరగనున్నాయన్నారు. రెండవ శనివారం, ఆదివారాలు కూడా పరీక్షలను నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ వివరించారు. ఈ పరీక్షలకు 18సెంటర్లను కేటాయించినట్లు తెలిపారు.

# జాతర బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సిపి



16లో..

**పరకాల, ప్రభాతవార్త**

ఫిబ్రవరిలో జరిగే అగ్రంపాడ్ సమ్మక్క- సారలమ్మ జాతర ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా పరిశీలించారు. బుధవారం అగ్రంపాడ్ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద వరంగల్ పోలీస్ కమీషనర్‌కు ఆలయ అధికారులు, పూజారులు ఘన స్వాగతం పలి కారు. అమ్మవార్ల

## బాల్యంపై.....
# తిను 'బండా' రాళ్ళు

2 పేజీలో

- రంగులమయం వెనుక దాడి ఉన్న విషతుల్యం
- చిరుతిళ్లకు ఆకర్షితు లవుతున్న చిన్నారులు
- నాణ్యతకు తిలోదకాలు పత్తాలేని ఫుడ్ సేఫ్టీ అధికారులు

**పరకాల- ప్రభాతవార్త:**

ప్రస్తుతం మనిషి జీవన విధానమే ఓ యాంత్రికమైపోయింది ఆరోగ్యం గూర్చి పట్టించు కునే పరిస్థితి లేకుండా పోయింది. శారీరక శ్రమ కూడా తగ్గుతుంది. ఆకలి



2 లో..

# బాల్యంపై తిను 'బండా'రాళ్లు

**మొదటి పేజీ తరువాయి**

ప్రస్తుతం మనిషి జీవన విధానమే ఓ యాంత్రిక మైపోయింది. ఆరోగ్యం గూర్చి పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది. శారీరక శ్రమ కూడా తగ్గుతుంది. ఆకలి తీర్చు కోవడానికి ఎక్కడ పడితే అక్కడ విరివిగా లభించే జంక్ ఫుడ్స్‌ను ఆహారంగా తీసు కుంటు న్నారు. ఫలితంగా అనేక వ్యాధులతో పాటు అనారోగ్య సమ స్యలకు గురవుతూ ఆర్ధికంగా చితికి పోతున్నారు. ఆకర్షణీయంగా రంగు రంగుల తిను బండారాలు కనులకు అందంగా కనిపిస్తూ పిల్లలతో పాటు పెద్దలకు నోట్లో నీరూరేలా నేడు మార్కెట్‌లో వివిధ రకాల రంగు రంగుల చిరుతిళ్లు లభ్యమవుతున్నాయి. పిల్లల అమాయ కత్వాన్ని ఆసరాగా చేసుకుంటున్న వ్యాపారులు పుట్టగొడుగుల్లా తమ వ్యాపారాలను విస్తరిం చేస్తున్నారు. పిల్లలు ఆకర్షితులయ్యేలా చిరుతిళ్ల ప్యాకెట్లను రంగు రంగుల కవర్లలో ప్యాకింగ్ చేస్తున్నారు. విక్రయాలపై ఉంచిన శ్రద్ధ నాణ్యతపై చూపడం లేదనే ఆరోపణలు వినిపి స్తున్నాయి. జిల్లాలో చిరుతిళ్ల వ్యాపారాన్ని మూడు పువ్వులు, ఆరు కాయలు అన్నచందంగా కడుపు నిండా భోజనం కూడా చేయడం లేదని పలువురు చిన్నా రుల తల్లిదండ్రులు వాపో తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో పిల్లలు అనా రోగ్యం భారిన పడి ఆస్పత్రి పాలయ్యే అవకాశం ఉందని పిల్లల వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.



**గడువు ముగిసిన అమ్మకాలు....**

పట్టణంలోని కొన్ని దుకాణాల్లో గడువు ముగిసిన తినుబండారాలను కూడా యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. దుకాణాల్లో కొనుగోలు చేసిన చిరుతిళ్ల ప్యాకెట్లను పరిశీలించగా కాలం చెల్లిన ప్యాకెట్లు కొన్నిచోట్ల దర్శనమిస్తున్నాయి. దుకాణాదారులు ఏమాత్రం పట్టించుకోకుండా గడువు ముగిసిన వాటిని కూడా విక్రయిస్తున్నారు. నాణ్యమైన వస్తువులు అమ్మేలా చూడటంతో పాటు పుట్టగొడుగుల్లా వెలుస్తున్న పలు కంపెనీల నాసిరకం తినుబండారాలను నియంత్రించాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడటం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**పిల్లలపై తీవ్ర దుష్ప్రభావం....**

ప్యాకింగ్ కవర్లలో తక్కువ ధరకు లభించే కల్తీ తినుబండారాలతో పిల్లల ఆరోగ్యం పాడవుతుంది. పుట్టగొడుగుల్లా మార్కెట్‌లో వచ్చిన కల్తీ నూనెలతో విషతుల్యమైన రసాయనాలతో కూడిన చిరుతిళ్లు పిల్లల ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపు తున్నాయి. ఎలాంటి గుర్తింపులేని కంపెనీలతో ప్రలోభాల కోసం వాటిని మార్కెట్‌లోకి తీసుకు వచ్చి దర్జాగా అమ్మేస్తున్నారు. ప్రతి తిను బండారాల ప్యాకెట్‌పై నాలుగు నెలల కాల పరిమితి ఉంటుంది. కానీ నెలల తరబడి కాలపరిమితి అయిన ప్యాకెట్లను కూడా వ్యాపారస్తులు అమ్ముతూ పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అనేక మంది నిరక్షరాస్యులు ప్యాకెట్లపై ఉన్న కాల పరిమితి చూడకుండానే తినుబండారాల ప్యాకెట్లను పిల్లలకు కొనుగోలు చేసి ఇవ్వడం వల్ల వాటిని తిన్న పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు. డివిజన్‌లో వందల సంఖ్యలో తినుబండారాల దుకాణాలు నడుస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అలవాటు పడుతున్న చిన్నారులు మార్కెట్‌లో బ్రాండెడ్ కంపెనీలను మినహాయిస్తే పలు నాసిరకం కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. అవి ఎక్కడ ఉంటాయో ఎలా తయారు చేస్తారో అనే పరిస్థితి తెలియకుండా ఉంది. తినుబండారాలకు రంగులు, చాట్ మసాల వేసి రుచిని జోడిస్తున్నారు. దీంతో పిల్లలు ఇష్టంగా తిరుంటున్నారు. పిల్లలు వాటిని ఒక్కసారి తిన్నారంటే మళ్లీ అవే కావాలని మారం చేస్తున్నారు. చిన్నారులు ఆకర్షితులు కావడానికి పలు కంపెనీలు ప్యాకెట్లలో పలు రకాల బొమ్మలు, విజిల్స్ పెట్టి అమ్ముతున్నారు.

# యువతలో క్రీడానైపుణ్యం వెలికి తీయడానికే టోర్నమెంట్ లక్ష్యం

**-ఏజెన్సీ యువత క్రీడలతో పాటు చదువుల్లో రాణించాలి**

**-పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరిగిన వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఏజెన్సీలోని యువతలో దాగి ఉన్న క్రీడానైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ వాలీబాల్ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశ్యమని క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని యువత క్రీడలతో పాటు చదువుల్లో కూడా రాణించాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ అన్నారు. దుమ్ముగూడెం పోలీసు శాఖ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం పీహెచ్‌సీ పక్కన ఉన్న క్రీడామైదానంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు ముగింపు కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిధిగా బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫైనల్‌కు చేరిన కొత్తమారేడుబాక, అంజిపాక ఇరుజట్లు పాల్గొన్న ఫైనల్ వాలీబాల్ మ్యాచ్‌ను ఆయన తిలకించారు. అనంతరం క్రీడామైదానం వద్ద ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్‌రాజ్ మాట్లాడుతూ .. పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో సుమారు 50 జట్లు పాల్గొనడం సంతోషించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్ధికి పోలీసు శాఖ అండగా ఉంటుందని, యువత చెడు మార్గాలకు వెళ్లకుండా సన్మార్గంలో పయనించాలని క్రీడలతో పాటు విద్యలో రాణించి తన తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, క్రీడల్లో నైపుణ్యం పెంచుకుని జాతీయ స్థాయి వరకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఏజెన్సీలోని యువత క్రీడల్లో నైపుణ్యం పెంపొందించే వరకు సుమారు రూ.2కోట్ల నిధులతో ములకపాడు గ్రామం వద్ద క్రీడామైదానం నిర్మాణం జరుగుతుందని, త్వరలో నిర్మాణం పూర్తి అయ్యి క్రీడాకారులకు అందుబాటులోకి వస్తుందని, ఇటువంటి స్పోర్ట్స్ కాంప్లెక్స్ జిల్లా హెడ్ క్వార్టర్‌లో కూడా లేదని, ఏజెన్సీ యువత దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. దుమ్ముగూడెం మండలంలో ఎటువంటి అసాంఘిక సంఘటనలు జరిగినా పోలీసులకు సమాచారం అందించాలని, యువత గంజాయికి, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన యువతకు సూచించారు. ఈ సందర్భంగా గత మూడు రోజులుగా జరుగుతున్న వాలీబాల్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి సాధించిన కొత్త మారేడుబాక, రెండవ బహుమతి గెలుచుకున్న అంజిపాక, మూడవ బహుమతి గెలుచుకున్న చిన్ననల్లబెల్లి వాలీబాల్ టీంలకు ఎస్పీ రోహిత్‌రాజ్ చేతులమీదుగా ప్రోత్సాహక నగదు, షీల్డ్‌లను అందించారు. టోర్నమెంట్ విజయవంతం చేసినందుకు దుమ్ముగూడెం పోలీసు శాఖకు, క్రీడాకారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్‌ను వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్, పి.సాయిమనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్ సింగ్, దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్, సీఐలు అశోక్, ముత్యం రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ రాజువర్మ, ఎస్సైలు గణేష్, కేశవరావు, టోర్నమెంట్ పోటీలను నడిపించిన పీఈటీలు, పీడీలు, పలువురు ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది, క్రీడా ప్రేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తప్పనిసరి

**-భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

రహదారిపై ప్రయా ణించేటప్పుడు వాహ నదారులు ట్రాఫిక్ నిబంధనలు త ప్పనిసరిగా పా టించాలని భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ ఆదేశాల మేరకు భద్రాచలం ఏఎస్పీ పంకజ్ ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలం బ్రిడ్జి సెంటర్‌లో వాహనదారులకు రోడ్డు భద్రతపై ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ అవగాహన సదస్సు నిర్వహించారు. వాహనదారులు పాటించాల్సిన నియమాలు, వెంట ఉంచుకోవాల్సిన పత్రాలపై అవగాహన కల్పించారు. ప్రయాణికులను సురక్షితంగా లేకుండా నిలువుదల చేసి, తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. రహదారి భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నియమాలపై ఆయన అవగాహన కల్పించారు. బైక్ నడుపుతున్న వారు తప్పనిసరిగా హెల్మెట్, కారు డ్రైవర్లు సీటు బెల్ట్ ధరించాలని, మద్యం తాగి ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడపకూడదని తెలిపారు. ట్రిపుల్ డ్రైవింగ్ చేయవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, వాహనదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# సక్సెస్ ఫుల్ స్టోరీగా నందనం సొసైటీ

**ఎఫ్ఎస్‌సిఎస్,ఫంక్షన్‌హాల్,గోడౌన్,మార్ట్‌ను సందర్శించిన సిటిఐ బృందం**

ఐనవోలు,ప్రభాతవార్త



అభివృద్ధి దిశగా ముందుకెళ్తున్న నందనం సొసైటీని సక్సెస్ ఫుల్ స్టోరీగా సిటిఐ ఎంపిక చేసింది. హైదరాబాద్ రాజేంద్రనగర్ నుండి కో ఆపరేటివ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్(సిటిఐ)ఫ్యాకల్టీ విజ యభాస్కర్,టెస్కాబ్ సీనియర్ మేనేజర్ జగదీష్‌లు నందనం సొసైటీ ఆధ్వర్యంలో నాబార్డ్ సహ కారంతో ఎంఎస్‌సి స్కీం ద్వారా నిర్మించిన గోడౌన్, సొసైటీ, ఫంక్షన్‌హాల్, మార్ట్‌లను సంద ర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సొసైటీ సిబ్బంది,కోఆపరేటివ్ ఉద్యోగులకి సిటిఐ శిక్షణ క్రమంలో నందనం సొసైటీ సక్సెస్ గురించి వివరించనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారిని డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు,సొసైటీ వైస్ చైర్మన్ తక్కళ్లపల్లి చందర్‌రావు శాలువాలతో సత్కరించారు. డిసిసి బ్యాంకు ఏజీఎం రాజశేఖర్,డిసిసి బ్యాంకు ఇంజనీర్ మోహన్,సిబ్బంది ఉన్నారు.

# దోస్త్-24 బ్రోచర్ ఆవిష్కరణ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 24 :



మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2024 దోస్త్ అడ్మిషన్ల కొరకు బ్రోచర్‌ను జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించాలని అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. నాణ్యమైన విద్యాబోధన అందించే అంశాన్ని విద్యార్థులకు తెలిపే విధంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కళాశాలకు అవసరమైన సౌకర్యాల విషయంలో తనను ఎల్లవుడు సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్, దోస్త్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సల్లా రమేష్‌బాబు, డాక్టర్ మహ్మద్ ఖరీమ్, డాక్టర్ పి.భాస్కర్‌రావు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

**-మణుగూరు సీఐ ఏ.రమాకాంత్**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 24 :



మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ హెచ్చరించారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలో వాహన తనిఖీలు నిర్వహించి నెంబర్ ప్లేట్, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెంట్ ధరించని, మద్యం తాగి డ్రైవింగ్ చేస్తున్న వారిని, వారి వాహనాలు స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ చేసే సమయంలో హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు. వాహనాలకు సంబంధించి ధృవీకరణ పత్రాలు, నెంబర్ ప్లేట్ ఖచ్చితంగా ఉండాలని అన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేసినా, హెల్మెంట్ ధరించకపోయినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# 2క్వింటాళ్ళ గంజాయి పట్టివేత : ఎక్సైజ్

## కారు స్వాధీనం,వ్యక్తిపై కేసు నమోదు

**నెల్లికుదురు/తొర్రూరు,జనవరి 24, ప్రభాతవార్త**

నెల్లికుదురు మండల పరిధిలో ఎక్సైజ్ పోలీసులు చేపట్టిన రూట్‌వాచ్‌లో బాగంగా మంగళవారం రాత్రి షిఫ్ట్ డిజైర్ కారులో తరలిస్తున్న 2క్వింటాళ్ళ గంజాయిని పట్టుకుని ఓ వ్యక్తిపై కేసునమోదు చేసినట్లు ఎక్సైజ్ వరంగల్ అసిస్టెంట్ కమీషనర్ నాగేందర్ తెలిపారు. బుధవారం ఎక్సైజ్ ఏఈఎస్ శ్రీనివాస్‌రెడ్డి,సిఐ డిటిఎఫ్ బి.కృష్ణలతో కలిసి తొర్రూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబం ధించిన వివరాలను వెల్లిడించారు. వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి....ఈ నెల 23న ఇన్ స్పెక్టర్ ఎక్సైజ్ జిల్లా టాస్కుఫోర్సు బి కృష్ణ నెల్లికుదురు మండలంలో చేపట్టిన రూట్‌వాచ్‌లో బాగంగా అనుమానస్పదంగా ఉన్న కుంచల జయచంద్రకు చెందిన షిఫ్ట్ డిజైర్‌కారును వెంబడిస్తూ కారును పట్టుకున్న



క్రమంలో అందులో ఉన్న 2వందల కేజిల గంజాయిని స్వాధీనం చేసుకుని,సదరు వ్యక్తిపై కేసు నమోదు చేశామని,కారులో లభించిన గంజాయిని ఆంధ్ర ప్రదేశ్‌లోని రంపచోడవరం నుండి తరలిస్తు న్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఅండ్‌ఈఐ భాస్కర్‌రావు,పిఅండ ఈఎస్‌స్సై డిటిఎఫ్ హరీష్,పిఅండ్‌ఈఎస్సై తొర్రూరు రవళితోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**నడికూడ,ప్రభాతవార్త:**



నడికూడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన బూర రాజుకుమార్ వయస్సు 39 మంగళవారం అంబాల-పరకాల రూట్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా చికిత్స కోసం వరంగల్ ఎంజిఎమ్‌కు తరలించగా చికిత్స పొందుతూ బుదవారం ఉదయం మృతి చెందాడు.రాజుకుమార్ హన్మకొండలోని ఓ ప్రైవేట్ హాస్పటల్‌లో సెక్యూరిటి గార్డుగా పని చేస్తూ జీవనం సాగించే అతను డ్యూటీ కోసం వెంకటేశ్వర్లపల్లి గ్రామం నుండి ప్రతీ రోజు వెల్లి వస్తుంటాడు.మంగళవారం కూడా డ్యూటీకి తన స్కూటీపై వెళ్ళి వస్తూ మార్గ మద్యలో ఆర్టీసీ బస్సు డీకొనగా తీవ్ర గాయాలయి హాస్పటల్‌లో చికిత్స పొందుతూ మరణించడం వారి కుటుంబంలో పెద్ద దిక్కు కోల్పోయినట్లయింది.అతనికి భార్య రజిత,ఒక కూతురు ఉన్నారు.

# వ్యవసాయబావిలో పడి ఆవు మృతి

**గూడూరు, జనవరి 24, ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు వ్యవసాయబావిలో పడి ఓ సూడి ఆవు మృతి చెందిన సంఘటన పట్టణ శివారులోని కలకత్తతండా సమీపంలో జరిగింది. దీంతో ఆవును కోల్పోయిన ఆ కుటుంబం కన్నీరు పెట్టింది. కలకత్తతండాలో వాంకుడోతు చందులాల్ అనే రైతుకు చెందిన సూడి ఆవు రోజులాగే మేత మేస్తూ సమీపంలో ఉన్న ఓ వ్యవసాయబావిలో పడి మృతి చెందింది.



ఎప్పుడు పడిందో తెలియని పరిస్థితిలో బుధవారం మధ్యాహ్నం అటువైపుగా వెల్లిన స్థానికులు కొందరు దీనిని గమనించి తండావాసులకు సమాచారమిచ్చారు. తమ ఆవే బావిలో పడిందని తెలుసుకున్న చందులాల్ కుటుంబ సభ్యులు దానిని బయటకు తీయించారు. మృతి చెందిన ఆవు విలువ సుమారు రూ.50వేల వరకు ఉంటుందని తండావాసులు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్ధిక సహాయం

**నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త**



పదో వార్డులోని శివనగర్‌కు చెందినటువంటి సనికాల కుమారస్వామి అకాల మరణం చెందడంతో ఆ కుటుంబాన్ని వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ పరామర్శించి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి రూ.5వేల ఆర్ధిక సహాయం అందజేశారు.ఈ పరామర్శలో వార్డు ముఖ్య నాయకులు ఎదురబోయిన రామస్వామి నాడెం సాంబయ్యసార్ శీలం రమేష్, దోనాల రవి, చల్లా కరుణాకర్, వలస సత్యనారాయణ శేర్ల శ్రీనివాస్, అరపెల్లి బాబు, నాగిశెట్టి ప్రవీణ్, పస్తం కృష్ణ, పస్తం హనుమంతు, పస్తం రాము, అరపెల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటితొట్టిలో పడి బాలిక మృతి

**దుగ్గొండి, జనవరి 24, ప్రభాతవార్త**



దుగ్గొండి మండలం చలపర్తి గ్రామానికి చెందిన గుండెబోయిన కీర్తన-జగదీష్ పెద్ద కుమార్తె ద్రీతిక(2) అనే బాలిక ప్రమాధవశాత్తు ఇంటి ముందు ఆడుకుంటూ నీటితొట్టిలో పడి మృతిచెందింది. మృతురాలి తండ్రి వ్యక్తిగతమైన పనినిమిత్తం తాటిచెట్లు ఎక్కడానికి వెళ్లగా భార్య కీర్తన ఇంట్లో పనిచేసుకుంటూ ఉంది. చిన్నారి ద్రీతిక ఆడుకుంటూ ఇంటి ముందు వేసిన నల్ల నీటితొట్టిలో పడి మృతిచెందినట్లు తెలిపారు. మృతి చెందిన బాలికను తొట్టి నుండి బయటికి తీసి పరిశీలించగా మృతిచెందినట్లు తెలిపారు. స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ద వహించాలి



**దుగ్గొండి, జనవరి 24, ప్రభాతవార్త**

వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ద వహించాలని డాక్టర్ కిరణ్‌రాజ్ ఆర్‌బిఎస్‌కే రవీందర్, ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో బుదవారం ఆర్‌బిఎస్‌కే బృందం ఆధ్వర్యంలో ఎనిమియా ముక్త్‌భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు హిమోగ్లోబిన్ యొక్క శాతం, హిమో మీటర్ ద్వారా విద్యార్థులను పరిశీలించారు. విద్యార్థుల రక్తం శాతాన్ని కనుగొని సరైన చికిత్స చేసినట్లయితే విద్యార్థుల్లో చురుకుదనం, ఆటల్లో భాగా రాణించుట, జ్ఞాపక శక్తి పెంపొందిస్తుందన్నారు. ఆయసం రాకుండా ఉంటుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, సిహెచ్‌వో సలోమి, శేఖర్, రాజు, ప్రభాకర్, సోమారాణి, సుకుమార్, కోటి, రమేష్; సునిత, అనిత, ప్రేమలత, లక్ష్మణ్, సతీష్, బాలకొమురెల్లి, వెంకన్న, ఉస్మాన్, శ్రీనివాస్, ఏఎన్‌ఎం దివ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి యువ నాయకుడి పరామర్శ



**చెన్నారావుపేట, జనవరి 24, ప్రభాతవార్త**

చెన్నారావుపేట గ్రామశివారు నెంబర్ వన్ కాలనీలో మృతుడి కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల యువ నాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డి బుదవారం పరామర్శించారు. కాలనికి చెందిన జంగిలి ఎల్లయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కంది కృష్ణచైతన్య కాలనికి చేరుకొని ఆయన మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. వీరి వెంట ఎస్సీ సెల్ గ్రామ పార్టీ అధ్యక్షులు నర్మెట్ట సాంబయ్య, సాదు నర్సింగరావు, జంగిలి సమ్మయ్య, ఫ్రెండ్స్ యూత్ కార్యదర్శి జంగిలి అజయ్, మందుల సాగర్, జంగిలి పాని, జంగిలి సతీష్, పాల్గొన్నారు.

## పెండింగ్ డిఎ బకాయిలను వెంటనే చెల్లించాలి

**నల్లబెల్లి, జనవరి 24, ప్రభాతవార్త**




వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రంగాపురం ఉన్నత పాఠశాలలో టీఎస్‌టీయూటీఎఫ్ 2024 టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మండల నోడల్ అధికారి శ్రీశ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాంపెల్లి రాజయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన మూడు డిఏ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం టెట్ సమస్యపై తగు నిర్ణయము తీసుకొని ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని అలాగే పెండింగ్ విల్లులను కూడా వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ వరంగల్ జిల్లా కోశాధికారి ఎన్.ఎ.రవూఫ్, మండల కోశాధికారి ఎండి.రాయబోస్, రంగాపురం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త**



ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి తల్లి కత్తి తిరుపతమ్మ, 10 వార్డుకు చెందిన సకినాల కుమారస్వామి అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహాలకి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ప్రగాడ సానుబూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం తక్కలపల్లి రవీందర్‌రావు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షురాలు ఓర్సు తిరుపతి, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు పంబి వంశీ, అధికార ప్రతినిధి గుంటి వీరప్రకాష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు లక్కాసు రమేష్, డిష్‌బాబా, గిరగాని రమేష్, తుమ్మలపెల్లి సందీప్, రామగోని శ్రీనివాస్, పెద్దపెల్లి శ్రీనివాస్, దండం రతన్‌కుమార్, జన్ను మురళి, అనిశెట్టి జీవన్‌కుమార్, దేశి సాయి పాటేల్ తదితరులు పాల్గొన్నారు.




# బాలికలు అన్ని రంగాలలో ముందుండాలి..

**-కాటారం కేజీబివి ప్రిన్సిపాల్ చల్ల సునీత**

**-కస్తూరిబాలో ఘనంగా బాలికా దినోత్సవ వేడుకలు**



**కాటారం, జనవరి 24, ప్రభాతవార్త**

బాలికలు అన్ని రంగాలలో ముందుండాలని కాటారం కస్తూరిబా బలికల గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ చల్ల సునీత అన్నారు. బుధవారం కాటారం మండలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలకు మెడల్స్ ను బహుకరించారు. 9వ తరగతి విద్యార్థినీ వర్షినీ బృందం ప్రదర్శించిన ఆడపిల్లలమైన జరిగే ఆకృత్యాలు స్కిట్ పలువురిని కంటతడి పెట్టించింది. జీసీఈసి(గర్ల్ ఛైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్బు) ఏర్పాటు చేశారు. బాల్య వివాహాలను అరికట్టాలని, బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని ఉపాధ్యాయినీలు, ప్రిన్సిపాల్లు ఉపన్యసించారు. చల్ల సునీత ఆడపిల్లలపైన సీసపద్యాన్ని రచించి ఆలపించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చల్ల సునీత, సుజాత, రాజమణి, విజయ, కవిత, నళిని, లక్ష్మీ, శిరీష, నాజియా, దివ్య, మణిమాల, సరిత, స్వప్న, శ్రీలత, పిఇటి రాజేశ్వరి, ఏఎన్ఎం లక్ష్మీ, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై బెల్టుల ప్రధానం



**మహముత్తారం, జనవరి 24, ప్రభాతవార్త**

మండలంలోని యామన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా టై, బెల్టులను బుధవారం ప్రధానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయిత తిరుపతి స్టూడెంట్(జర్మనీలో సైంటిస్ట్‌గా పని చేస్తు) శ్రీహస్ తిరుపతి క్లాస్‌మెట్ పి.శ్రీనివాసన (కరీంనగర్ వాస్తవ్యులు, ప్రభుత్వ అధ్యాపకులు) వారి ఆర్థిక సహకారంతో రూ.3వేల విలువ చేసే టై, బెల్టులను, రూ.6వేల విలువ చేసే కుర్చీ, రూ.3వేలతో బోర్‌వెల్ మరమ్మతులకు ఇద్దరు కలిసి సహకరించినట్లు తెలిపారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల నోడల్ అధికారి, ములుగుపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి.సంజీవరెడ్డి మాట్లాడారు. గ్రామ పాఠశాల విద్యార్థులకు ఇలాంటి చేయూత అందించడం చాలా అభినందనీయమని దాతలను కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి ఇక్కడి విద్యార్థులకు ఇవే గాకుండా గతంలో కూడా అనేక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ.తిరుపతి, ఉపాధ్యాయులు సిహెచ్ విజయ్ కుమార్, బి.మంజుల, సిఆర్‌పి బాపురెడ్డిలు పాల్గొన్నారు.

# జ్వాలా ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం : సీఐ

**120మంది విద్యార్థులకు షూస్ అందజేత**

**అధికారులు చాలా మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివారు**




**మంగపేట జనవరి24, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో ఆపదలో ఉన్నామని తెలిస్తే వారికి మేము అ ండగా ఉన్నామని వారి ము ందు ఉంటున్నారు. జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఇది నిజంగా అభినందనీయమన్నారు ఏటూర్‌నాగారం సీఐ రాజు. బుధవారం కమలాపురంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహశీల్దార్ బైరి వీరస్వామి, డిప్యూటీ తహశీల్దార్ జబ్బురు మల్లేశ్వర్‌రావు మాట్లాడారు.

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని ఆవిధంగా ఉండాలంటే పాఠశాలలో ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకుని విద్యా బోధనతోపాటు, సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని తహశీల్దార్ వీరస్వామి అన్నారు. ఇక్కడ ఉన్న అధికారులు సీఐ, తాను, ప్రధానోపాధ్యాయులు అందరం ప్రభుత్వ పాఠశాల నుండి వచ్చిన వారిమేనని ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విద్యా బోధన చేయాలని ఈక్రమశిక్షణే భవిష్యత్‌లో ఉపయోగ పడుతుందని ఆయన అన్నారు. పాఠశాలలో వసతులు లేవని చూడకుండా నిత్యం పాఠశాలకు వచ్చి ఏదో ఒక్కటి నేర్చుకుని చదువుకోవడం అలవర్చు కోవాలని తానే ప్రభుత్వ పాఠశాలలో చదివి తర్వాత కాలేజీ రోజుల్లో అనేక సమస్యలను ఎదుర్కోవడం జరిగిందని త్వరలోనే దాతలు, ప్రభుత్వ సహకారంతో కంప్యూటర్ విద్యను విద్యార్థులకు అందించడానికి ప్రయత్నిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు. కమలాపురంలో విద్యార్థులకు సహకారం అందించడానికి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చిందని కమలాపురంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 120మంది పిల్లలకు షూస్, సాక్స్ లు అందించిడం జరిగింది. ఈకార్యక్రమంలో సిఐ, తహశీల్దార్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు దాతల సహకారంతో రూపాయలు 40వేలు విలువ చేసే మెటీరియల్‌ను విద్యార్థులకు అందించారు. జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శి మునిగల రాకేష్, ఉపాధ్యక్షులు పుల్లంశెట్టి అజయ్ కుమార్, కస్పా ముకుందం, కార్యదర్శులు బండపెల్లి రవి, ఆత్మకూరి సతీష్, కోశాధికారులు ముప్పారపు రాజు, కొండపర్తి నాగేష్, ప్రచార కార్యదర్శులు గగ్గూరి మహేష్, మహ్మద్ ఇంతియాజ్, గౌరవ సలహాదారులు కొలగొట్ల నరేష్‌రెడ్డి, చాద మల్లయ్య, సయ్యద్‌బాబా, మీడియా ఇంచార్జి గుగ్గిళ్ళ సురేష్, జ్వాలా చారిటబుల్ సభ్యులు మునిగాల వెంకటేశ్వర్లు, శిద్దంశెట్టి లక్ష్మణ్‌రావు, వంగేటి వెంకటరెడ్డి, శ్రీధర్, క్రిష్ణ రాజేష్, రోషిత్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**-కాటారం ఎస్సై మ్యాక అభినవ్**

**-డ్రంక్ అండ్ డ్రైవింగ్‌లో ఇద్దరిపై కేసుల నమోదు**

**కాటారం, జనవరి 24, ప్రభాతవార్త**



మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని కాటారం ఎస్సై మ్యాక అభినవ్ అన్నారు. కాటారం మండల కేంద్రంలో బుధవారం ఎస్సై అభినవ్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా ఇద్దరిపై కేసులను నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై అభినవ్ మాట్లాడారు. మద్యం తాగి వాహనాలు నడిపితే ఎంతటి వారికైనా సరే ఉపేక్షించేది లేదన్నారు. ప్రతి ఒక్కరూ వాహన పత్రాలతో పాటు వాహన ఛోధకుని లైసెన్స్‌ను కలిగి ఉండి, పరిమితికి మించిన వేగంతో పాటు నిబంధనలను కలిగి ఉండాలని ఎస్సై అభినవ్ తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు వాహన డ్రైవింగ్ సమయంలో భారీ ధ్వని శబ్దంతో పాటు అధిక కాలుష్యం విస్తరించకుండా ఉండడంతో పాటు ప్రజలకు అసౌకర్యం కలిగించేలా వాహన డ్రైవింగ్ ఉండవద్దని అన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు పోలీస్ సిబ్బందా పాల్గొన్నారు.

## మధునమ్మ కుటుంబానికి కాంగ్రెస్ ఆర్థిక చేయూత

**మహముత్తారం, జనవరి 24, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మహముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గాజరాంపల్లి గ్రామానికి చెందిన కోడి మధునమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం దశదినకర్మలో పాల్గొని మధునమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించినట్లు తెలిపారు. 25కేజీల బియ్యం బస్తా, ఆర్థిక సహాయంను అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదాటి సుగుణాకర్ రావు తెలిపారు. ఈకార్యక్రమంలో ఒల్లాల సమ్మయ్య, కాల్నేని దేవయ్య, చంద్రు, యూత్ కాంగ్రెస్ నాయకులు పవన్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ

**కాళేశ్వరం, జనవరి 24, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారిని బుధవారం తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుధవారం దర్శించుకున్నారు. వారికి ముందుగా అర్చకులు రాజగోపురం నుండి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి అభిషేకం, అమ్మవారి ఆలయంలో దర్శన అనంతరం అర్చక స్వాములు స్వామివారి శేష వస్త్రాములతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదములను అందజేశారు.

# నర్మదకు ప్రమోషన్‌లో ఎలాంటి అవకతవకలు జరగలేదు..!

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 24 ప్రభాతవార్త : కేయూలో వికలాంగుల కమిషన్ ఆదేశాల మేరకే ఇటీవల వర్సిటీ నిబంధనలకు మేరకు పి.నర్మదకు లాబోరేటరి అసిస్టెంట్ నుంచి సూపరింటెండెంట్‌గా ప్రమోషన్ బెస్ట్ కోటాలు ఇచ్చామని, ఇందులో ఎలాంటి అక్రమాలు, అవకతవకలకు తావులేదని రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు తెలిపారు. సూపరింటెండెంట్‌గా ప్రమోషన్ పొందిన నర్మద ల్యాబ్ అసిస్టెంట్‌గా విధుల్లో ఉంటూ వర్సిటీ ఫిబ్రవరి 2019లో నిర్వహించిన సూపరింటెండెంట్ ప్రమోషన్ పరీక్షలకు హాజరైందని, మూడు పరీక్ష పేపర్ల ఫలితాలలో, రెండవ పేపర్‌లో దురుద్దేశపూర్వకంగా తనను ఫెయిల్ చేసినందుకు తనకు జరిగిన అన్యాయాన్ని పరిశీలించి న్యాయం చేయమని అప్పటి అధికారులను వేడుకుందని, స.హ.చట్టం 2005ప్రకారం తన జవాబు పత్రాలను ప్రతి పేపర్‌లో ప్రతి ప్రశ్నకు వేసిన మార్కులను చూపెట్టి తనకు జరిగిన అన్యాయాన్ని సంబంధిత అధికారులకు తెలియపరచడం జరిగిందన్నారు. జూన్ 2023లో రాష్ట్ర దివ్యాంగుల కమిషన్‌ను ఆశ్రయించినట్లు తెలిపారు. రాష్ట్ర కమిషనర్ ఆదేశాల మేరకు నర్మద దరఖాస్తును పునః పరిశీలించడం జరిగిందని, అట్టి ఫెయిల్ అయిన జవాబుపత్రాన్ని వాల్యువేషన్ చేయించగా గతంలో వచ్చిన 28మార్కులకు గాను 59మార్కులు వచ్చినవని తెలిపారు. దీంతో ఆమెకు జరిగిన అన్యాయాన్ని కొంతమేర సరిచే యడానికి జూలై 2020నుంచి ఖాళీగా ఉన్న సూపరింటెండెంట్ పోస్టులో నర్మదకు నోష నలుగు పదోన్నతి కల్పించామన్నారు. సుప్రీం కోర్టు, జాతీయ వికలాంగుల కమిషన్ గతంలో జారీచేసిన తీర్పునేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కమిషన్ ఆదేశాలు గౌరవిస్తూ నర్మదకు జరిగిన అన్యాయాన్ని సరిచేశామన్నారు. బెస్ట్ కోటాలో అందరికంటే అత్యంత ప్రతిభకనబరిచిన (166/250) దివ్యాంగురాలికి ప్రమోషన్ కల్పించి న్యాయం చేశామన్నారు. వర్సిటీలో కొందరు కావాలనే నర్మద ప్రమోషన్‌ను రాద్ధాంతం చేస్తున్నారని, లేనిపోని సంబంధాలను అధికారులకు అంటగడుతు వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నం చేయడం తగదని విజ్ఞప్తిచేశారు.

## ఆచార్య ఈసం నారాయణకు సన్మానం



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 24 ప్రభాతవార్త : కేయూ జాతీయ సేవాపథకం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణను జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్‌లోని నిట్‌లో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, వరంగల్ వెస్ట్ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి సమక్షంలో ఆచార్య ఈసం నారాయణ, బాలికలు, మహిళల సంరక్షణకోసం వివిధ కార్యక్రమాలు ముఖ్యంగా భేటి బచావో భేటి పడావో, బాలికల సంరక్షణ చట్టాలపై అవగాహన, మహిళా రక్షణ కోసం తీసుకొను స్వీయచర్యలకు గాను ఆయనకు ఈ సన్మానం జరిగింది. ఆచార్య నారాయణను పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## న్యాయ చట్టాలపై విద్యార్థులకు అవగాహన

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 24 ప్రభాతవార్త : యూనివర్సిటీ న్యాయ కళాశాలలో బుధవారం వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ న్యాయ విద్యార్థులకు క్రిమినల్ న్యాయ చట్టాలు, పోలీస్ మాన్యువల్ గురించి అవగాహన తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు తమ భవిష్యత్‌లో ప్రాసిక్యూషన్, డిఫెన్స్ న్యాయవాదులుగా ఎలా వ్యవహరించాలనే విషయాలను వెల్లడించారు. న్యాయ విద్యార్థులు ఏసీపీ కిషన్‌ను క్రిమినల్ కేసుల విచారణ సందర్భంగా పోలీసులు పలు సాక్ష్యాలు సేకరించే విధానాలు ఎలా ఉంటాయో అడిగి తెలుసుకున్నారు. న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ చెస్‌జట్టు ఎంపిక



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 24 ప్రభాతవార్త : జనవరి 26నుంచి 29మధ్య తమిళనాడులోని భారతి దాసన్ యూనివర్సిటీలో నిర్వహించు సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటి చెస్(పురుషుల) టోర్నమెంట్‌కు క్రీడాకారులను ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య పి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో వరంగల్ కిట్స్ కళాశాలకు చెందిన కె.ఆదిత్య, ఎస్.సంజయ్‌చంద్రా, కొత్తగూడెం ప్రియదర్శిని డిగ్రీ కాలేజీకి చెందిన ఎ.గణేష్,హన్మకొండ కాకతీయ డిగ్రీ కాలేజీకి చెందిన ఎ.తరుణ్, నర్సంపేట కుచెందిన కె.నాగవాస్ ఉన్నట్లు, వీరికి మేనేజర్‌గా బొల్లికుంట, వాగ్దేవి వ్యాయామ కళాశాలకు చెందిన యు.రవీందర్ వ్యవహరిస్తారని, వీరిని వీసీ ఆచార్యటి.రమేష్, రిజిస్ట్రార్ టి.శ్రీనివాసరావు అభినందించారు.

## బాలిక దినోత్సవ వేడుకల్లో పలువురికి సన్మానం



చెన్నారావుపేట, జనవరి 24, ప్రభాతవార్త : బాలికల దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పలువురు జిల్లా అధికారులు సన్మానించారు. బాల్యవివాహాలు అరికట్టి బాలికల అక్రమ రవాణా రహిత గ్రామాలుగా మండలంలోని తిమ్మరాయినిపహాడ్ పదహార్ చింతలంపా గ్రామాలను ఎంపిక చేవారు. ఈ మేరకు సంబంధిత ప్రభుత్వ అధికారులు సంస్థల బాధ్యులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శులైన మమత, రాగిరాజ్‌కుమార్, అంగన్వాడీ టీచర్లు అరుణకుమారి, దేవిలకు శాలువాలు కప్పి జ్ఞాపిక అందించి ఘనంగా సన్మానించారు. ఇలానే రానున్న రోజుల్లో గ్రామాలు వివిధ రంగాల్లో ఆదర్శంగా నిలువాలని వారు సూచించారు.

## సమాచార హక్కు క్యాలెండర్ ఆవిష్కరణ



నల్లబెల్లి, జనవరి 24, ప్రభాతవార్త : సమాచార హక్కు వికాససమితి ఆర్‌టీఐ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు నల్లబెల్లి మండల తహసీల్దార్ రాజేష్ చేతుల మీదుగా 2024 క్యాలెండర్‌ను బుధవారం ఆ సంఘం సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 అందరు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు హక్కులు, విధుల పట్ల అవగాహన కలిగి ఉండడంతో పాటు అధికారుల నుండి జవాబుదారీతనం వచ్చే విధంగా సమాచార హక్కు చట్టం ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం స్థానిక ఎస్ఐ నైనాల నేష్ చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు వికాస సమితి ఆర్టీఐ నర్సంపేట డివిజన్ అధ్యక్షులు చెట్టె రమేష్, ఉపాధ్యక్షులు రాజు, కన్వీనర్ జక్కోజు కృష్ణ, కార్యవర్గ సభ్యులు ఉడుత రాజు, సోడా రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు



ఏటూర్‌నాగారం, జనవరి 24, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని కేజీబివి పాఠశాలనందు బుధవారం జాతీయ బాలికా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక తహసీల్దార్, ఖాజా మోహిద్దీన్ లు హాజరై మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణ, విద్య మరియు హక్కులు, సమాజిక ఎదుగుదల, బాల్య వివాహాల నిర్మూలణ తదితర అంశాలపై అవగాహణ పెంపొందించడం కోసం ప్రతి సంవత్సరం జనవరి 24 జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృంధం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## హన్మకొండ వార్త

## అంగన్వాడీ సెంటర్లో ఘనంగా అన్నప్రసన్న



పర్వతగిరి, జనవరి 24, ప్రభాతవార్త గోపనపల్లి గ్రామ అంగన్వాడీ సెటర్‌లో పిల్లలకి అన్నప్రసన్న, పుట్టిన రోజు వేడుకలు అంగన్వాడీ టీచర్ ఉపేంద్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంజా మహేష్, ఎంపిటిసి సూర రమేష్ సభను ఉద్దేశించి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం అవసరమని ప్రతి ఒక్కరు గర్భిణీలు పిల్లలు వారి భవిష్యత్ గురించి సూచనలు ఈ సమావేశం నిర్వహించిన అంగన్వాడీ టీచర్‌ని వారి సేవలను ప్రశంసించారు. గతంలో ఉత్తమ అవార్డు కూడా ఉపేంద్రటీచర్ తీసుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ మెచ్ఎం పూర్ణచందర్, ఉపాధ్యాయులు వాసవి, శ్వేత, యూత్ నాయకులు నాగార్జున పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ భూక్యబాబురావుకు ఘనసన్మానం



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 24 ప్రభాతవార్త : పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ జానపద గిరిజన విజ్ఞాన పీఠానికి పీఠాధిపతిగా బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా కేయూ గిరిజన అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు కలిసి ప్రొ.భూక్యబాబు రావుకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కేయూ గిరిజన అధ్యాపకులు డాక్టర్ బానోతు ప్రసాద్, డా.కొర్ర రాజేందర్, జరుపుల చందులాల్, పరిశోధక విద్యార్థులు డాక్టర్ అజ్మీరా రాజేందర్, డా.గుగులోతు రాజన్న, డా.మూడ్‌రాజు, భూక్య రమేష్ లావుడ్య, రవీందర్,గుగులోతు వెంకటేశ్వర్లు, తేజావత్ సుమన్ పాల్గొన్నారు.

## ఆధార్‌సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్



చెన్నారావుపేట, జనవరి 24, ప్రభాతవార్త మండల కేంద్రంలో చెన్నారావుపేట గ్రామ పంచాయతీ బిల్డింగ్‌లో నిర్వహిస్తున్న ఆధార్ సేవా కేంద్రాన్ని వరంగల్ జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కస్టమర్లతో మాట్లాడి ఆధార్ సేవలు ఎలా ఉన్నాయో తెలుసుకొని సంతృప్తిని వ్యక్తం చేస్తూ తగు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్‌తో పాటు వరంగల్ జిల్లా టీస్ ఆన్లైన్ మీసేవల జిల్లా మేనేజర్ రాకేష్, టిఎస్‌టిఎస్ మీ సేవల జిల్లా మేనేజర్ యుగేందర్ పాల్గొన్నారు.

# మహిళను ప్రాణాపాయం నుండి కాపాడిన ఎస్ఐ

**వైద్యులతో మాట్లాడి ఆపరేషన్‌కు ఏర్పాటు**

**బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చిన పోలీసులు**

**ఆర్థిక సహాయం అందించిన వెంకటాపూర్ ఎస్సై**

ములుగు, జనవరి 24, ప్రభాతవార్త :
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో ఇటీవల అన్న చేతిలో దాడికి గురైన చెల్లెలు పోలీసుల కృషి ఫలితంగా ప్రాణాపాయం నుండి బయట పడుతుంది. ఆస్తి కోసం స్వంత అన్న పొన్నం సమ్మయ్య చెల్లెలు పొన్నం సారక్కను గొడ్డలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. రక్తపు మడుగులో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న సారక్కను వెంకటాపూర్ ఎస్సై చల్లా రాజు సమాచారం తెలిసిన పది నిమిషాలలోనే సంఘటన స్థలానికి చేరుకొని తన వాహనంలో వెంటనే ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. మహిళ పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో ప్రాథమిక చికిత్స చేసిన వైద్యులు వరంగల్ ఎంజీఎంకు తరలించారు. తీవ్రంగా గాయపడిన మహిళను ఎలాగైనా ప్రాణాపాయం నుండి కాపాడాలని పోలీసులు వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స చేయించారు. కుటుంబ సభ్యుల కోరిక మేరకు సారక్కను ఆరెపల్లిలోని ఎన్ఎస్ఆర్ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై చల్లా రాజు ఎన్ఎస్ఆర్ ఆసుపత్రికి బుధవారం చేరుకొని సారమ్మును చూసి వైద్యులతో ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. పుట్టుకతోనే వికలాంగురాలు అయిన ఇద్దరు అక్క చెల్లెళ్ళు, వృద్ధురాలైన తల్లి ఉండటం, నిరుపేదలు కావడంతో మీరు కూడా సహకరించాలని, మెరుగైన వైద్యం అందించాలని ఎస్సై రాజు ఎన్ఎస్ఆర్ ఆసుపత్రి అధినేత సంపత్ రావుతో మాట్లాడి తక్కువ మొత్తం డబ్బులతో ఆపరేషన్ చేయించేందుకు ఆయన చొరవ చూపారు. అదే విధంగా బాధిత కుటుంబ సభ్యులను కలిసి



ధైర్యంగా ఉండండని భరోసా ఇవ్వడమే గాక వైద్య ఖర్చుల నిమిత్తం కొంత నగదును అందజేశారు. దాడికి కారణమైన పొన్నం సమ్మయ్యను, అతని భార్య పొన్నం ఇందిరా లపై కేసు నమోదు చేసి రిమాండ్ చేసి అదే రోజు జైలుకు పంపించిన తీరు సైతం అభినందనీయమని వెంకటాపూర్ మండల ప్రజలు పేర్కొంటున్నారు.

# గర్భిణీలు, బాలింతల ఆరోగ్యానికే అంగన్‌వాడీలు

**3 నుండి 5 సంవత్సరాల పిల్లలకు ప్రీ స్కూల్**

**గర్భిణీలు, బాలింతలకు ఆరోగ్యలక్ష్మీలో పౌష్టికాహారం**

**ఎత్తుకు తగిన బరువు లేని పిల్లలకు బాలామృతం ప్లస్**

**వెంకటాపూర్ మండల అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అరుణ**



వెంకటాపూర్, జనవరి 24, ప్రభాతవార్త :
గర్భిణీలు, బాలింతల ఆరోగ్యానికే అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయని సూపర్ వైజర్ అరుణ తెలిపారు. ప్రధానంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలకు, చిన్న పిల్లలకు ఆరోగ్య లక్ష్మీ కింద పౌష్టికాహారం అందజేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. బాలింతలు, గర్భిణీ స్త్రీలకు ఒక వ్యక్తికి 150 గ్రాముల బియ్యం, 30 గ్రాముల పప్పు, 16 గ్రాముల నూనె, ఒక కోడి గుడ్డు పెడుతారని ఆమె తెలిపారు. 7 నెలల వయస్సు కలిగిన పిల్లలకు 3 సంవత్సరాల వయస్సు వరకు నెలకు 2 కి.గ్రా 500 గ్రాములు, రోజుకు 100 గ్రాముల చొప్పున 25 రోజులు బాలామృతం పెట్టాలని, అలాగే నెలకు 16 కోడి గుడ్లు రెండు దఫాలు అందజేస్తారని అన్నారు. అంగన్వాడీల సమయం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తారని, పిల్లల మనో వికాసానికి ప్రీ స్కూల్ అక్టివిటీస్ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తారని సూపర్వైజర్ అరుణ తెలిపారు.

# మోడల్ స్కూల్‌లో ఘనంగా బాలికా దినోత్సవం

**విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు**

**బాల బాలికల మధ్య అసమానతలు తొలగిపోవాలి**

**జవహర్‌నగర్ మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్**



వెంకటాపూర్, జనవరి 24, ప్రభాతవార్త :
నేటి సమాజంలోని బాల బాలికల మధ్య నెలకొన్న అసమానతలను తొలగించేందుకు ప్రతి ఏటా జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవం జరుపుకుంటారని జవహర్ నగర్ మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ మాట్లాడుతూ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ బాలురు, బాలికల మధ్య అసమానతలను దూరం చేసేలా ప్రజల్లో అవగాహన కలిగించేందుకు జరుపుతున్నదే ఈ ప్రత్యేక దినోత్సవం అని తెలిపారు. బాలికలకు ఉండే హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం వంటి అంశాలపై అవగాహన కలిగిస్తూ దేశంలో బాలికలను ముందుకు నడిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమార్, రవీందర్, కాసుల రవికుమార్, మాధవి, సంగీత, వాణి తదితరులు పాల్గొన్నారు.

## రామప్పలోకి దేవాదుల నీరు విడుదల

వెంకటాపూర్, జనవరి 24, ప్రభాతవార్త :
వెంకటాపూర్ మండలంలోని రామప్ప సరస్సులోకి దేవాదుల నీటిని మంగళవారం విడుదల చేశారు. ఈ సీజన్లో రబీ లో రామప్ప ఆయకట్టుకు, ఘణపురం చెరువుకు, నర్సంపేట ప్రాంతాలకు సాగునీటిని అందించేందుకు గాను రామప్ప చెరువులోకి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకునేందుకు నీటి అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం రామప్ప సరస్సులో 29 ఫీట్ల నీటి మట్టం ఉండగా చెరువులోకి దేవాదుల పైపు లైన్ ద్వారా నీటిని నింపుతున్నారు. రామప్ప ఆయకట్టు, నల్లబెల్లి మండలం రంగరాయ చెరువు, పాకాల చెరువు, ఘనపురం చెరువుల్లోకి యాసంగికి సుమారు 3 టీఎంసీల నీరు అవసరం అవుతుంది. రామప్ప చెరువులోకి 30 ఫీట్ల వరకు నీరు నింపి వివిధ ప్రాంతాలోని చెరువుల్లోకి యాసంగికి సరిపడా నీటిని పంపింగ్ చేసేందుకు నీటిపారుదల శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.



# ములుగు వార్త

## జడ్పీ చైర్మన్ ఆధ్వర్యంలో సమావేశం

**అడిషనల్ కలెక్టర్‌కు శాలువాతో సన్మానం**



ములుగు, జనవరి 24, ప్రభాతవార్త :
ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అధ్యక్షతన బుధవారం జడ్పీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ప్రణాళిక తయారీ కోసం సన్నాహక సమావేశం జరిగింది. జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఇతర లైన్ డిపార్ట్మెంట్ జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ డా. శ్రీజ లోకల్ బాడీస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ కు శాలువాతో సన్మానించారు. ఇట్టి సమావేశంలో ప్రసూనారాణి సీఈఓ సభ్యులకు అవగాహన కల్పించారు. మండలంలో రెండు గ్రామపంచాయతీల్లో ఎంపిక చేసుకొని మాడల్ విలేజ్లుగా అభివృద్ధి చేయడానికి నివేదిక అందజేయాలని తెలిపారు.

## పాఠశాలల బలోపేతానికి ఎస్ఎంసీ కమిటీలు

**కాంగ్రెస్ మైనార్టీసెల్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు మహ్మద్ సుకురు**



వెంకటాపూర్, జనవరి 24, ప్రభాతవార్త :
ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఎస్ఎంసీ కమిటీలు ఎంతగానో దోహదపడతాయని కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహ్మద్ సుకురు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బోలోపేతం చేయడం కోసం సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తున్నారని ఆయన తెలిపారు. విద్యా వ్యవస్థను మరింత పటిష్టటం చేయడం కోసం ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఈ నెల 29న విద్యా కమిటీలను నియమిస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, ఈ నెల 29న జరిగే ఎస్ఎంసీ ఎన్నికల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన చైర్మన్లు ఎంపికయ్యేలా చూడాలని ఆయన పిలుపునిచ్చారు.

## లక్ష్మీదేవిపేట పశువైద్యశాలలో పేరుకుపోయిన చెత్త

**పట్టించుకోని పశువైద్యాధికారి**

**చెత్తచెదారం తొలగించాలని వినతి**



వెంకటాపూర్, జనవరి 24, ప్రభాతవార్త :
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట పశువైద్యశాలలో చెత్త పేరుకు పోవడంతో కలుషిత వాతావరణం నెలకొంది. పశువులకు వైద్యం చేయించేందుకు వస్తున్న రైతులు పశువుల ఆసుపత్రిలో కనిపించే చెత్తను చూసి విస్తు పోతున్నారు. పశు వైద్యశాలను నిర్వహించే పశు వైద్యాధికారి, సిబ్బందిపై ప్రజలు, రైతులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పశువుల ఆసుపత్రిలో చెత్త చెదారాన్ని తొలగించాలని పరిశుభ్రతను పాటించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# మేడారం పనుల్లో దోపిడి..!







-తూతూ మంత్రంగా కాంట్రాక్టర్ పనులు

-జంపన్నవాగుపై రూ.20లక్షలతో కాజ్వే నిర్మాణం

-జాతర అనంతరం జాడే ఉండదు

-ఊరట్టం క్రాస్ నుండి ఊరిలోకి రూ.60లక్షలతో చేస్తున్న సీసీ రోడ్డు నత్తనడక

-కన్నెపెల్లి, రెడ్డిగూడెం, చిలకలగుట్ట ఏరియాల్లో సీసీ రోడ్డు తూతూ మంత్రంగా చేసే

-గత జాతరలో ఇదే సీతక్క ప్రతిపక్షంలో ఉంది ..

-అప్పుడే పనుల్లో దోపిడి .. పాలక పక్షం మీదనే దుమ్మెత్తి పోసింది ..

-ఇప్పుడే ఆమెనే మంత్రి కదా.. కాంట్రాక్టర్‌లతో కుమ్మక్కైందా ..

-పనుల్లో పర్సంటేజీలు .. అందుకే నాసిరకంగా చేస్తుంది

-మేడారం పనులను పరిశీలించిన జడ్పీచైర్‌పర్సన్ బడే నాగజ్యోతి దుమ్మెత్తి పోసే

**మేడారం, ప్రభాతవార్త :**

కోట్లాది మంది భక్తులకు కొంగు బంగారం అయిన తొమ్మిది రకాల సౌకర్యాలను కల్పించాల్సి ఉన్నప్పటికి నిధులు మంజూరు చేసిన పాలకపక్షం నాయకులే పనులను చేపట్టారని ఆరోపణలు వస్తున్నాయి. లక్షల నుండి కోట్ల వరకు ఒక్కొక్క పని చేపట్టినప్పటికి భక్తుల రద్దీగా చేరుతున్నారని, అయినప్పటికి పనులు నాణ్యతగా లేకుండా పోయింది. టీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కమిటీ ప్రెసిడెంట్ దండుగుల మల్లయ్య నేతృత్వంలో జడ్పీచైర్‌పర్సన్ బడే నాగజ్యోతి మేడారాన్ని సందర్శించారు. ఊరట్టం నుండి పనులు పరిశీలన చేశారు. ఊరట్టంలో సీసీ రోడ్డు నిర్మాణం నాణ్యతగా లేదని, రోడ్డు పనులు సగమే అయినప్పటికి నాణ్యత ప్రమాణాలు పాటించలేదని అన్నారు. అదేవిధంగా ఊరట్టం సమీపంలోని జంపన్నవాగుపై రూ.20లక్షలతో కాజ్వే నిర్మాణ పనులను పరిశీలించారు. జాతరలో మూడు రోజుల కోసమే రూ.25 లక్షలను కేటాయించారని అన్నారు. భక్తుల పేరుతో నిధులను దుబార చేయడమే తప్ప పనుల్లో నాణ్యత ఎక్కడ లేదని అన్నారు. అక్కడ నుండి ఊరట్టం క్రాస్ మీదుగా జంపన్నవాగు సమీపంలోకి వచ్చారు. అక్కడ చేస్తున్న పనులను ఎండోమెంట్ ద్వారా కళ్యాణకట్ట మరమ్మత్తు చూశారు. వేలాది మంది భక్తులు వస్తున్నప్పటికి కళ్యాణకట్ట మరమ్మత్తులు ఇంకా చేయడం ఏమిటని ప్రశ్నించారు. పనుల వద్ద అదికారులు కూడా లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అనంతరం ఆర్టీసీ వై.జంక్షన్‌కు చేరుకున్నారు. ఆర్టీసీ చేపట్టే పనులలో అంతా టూత్ పాలిష్‌గా తడికలు అల్లారని ఆరోపించారు. అడవిలోని కంకను గ్రామస్తుల సహాయంతో నరికి తీసుకువచ్చి ఆర్టీసీ పనులకు కాంట్రాక్టర్ వినియోగిస్తున్నాడని, పనుల్లో తెలిసిందని అన్నారు. అడవి నాశనం అవుతుందని తెలిసినప్పటికి అడవి శాఖ అధికారులు తెరచాటు రాజకీయం చేస్తూ ముడుపులు ముట్టాయని, పట్టించుకోవడం లేదన్నారు.

**-అధికార పక్షమే అంతా చూస్తుంది కదా ..**

జాతర పనులను అధికార పక్షమే అంతా చూస్తుంది కదా అని జడ్పీచైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. గత జాతరలో ఇదే సీతక్క ప్రతిపక్షంలో ఉంది. అప్పుడు ఉన్న పనుల్లో దోపిడి చేస్తున్నారని అధికార పార్టీపై విరుచుకుపడ్డారు. ప్రస్తుత జాతరలో జరుగుతున్న పనులు కూడా పాలకపక్షమే సహాయం పలుకుతుంది కదా .. మరి ఇప్పుడు మీదే కదా .. అని ఎద్దేవా చేశారు. పాలకపక్షమే మంత్రి పదవిలో ఉండి అన్ని విషయాలు చూస్తూ మౌనంగా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. ఇప్పుడు ఆమె మంత్రి కదా .. కాంట్రాక్టర్‌తో కుమ్మక్కైందా .. పనుల్లో పర్సంటేజీలు అందాయా .. అందుకే నాసిరకంగా చేస్తుంది అని దుమ్మెత్తి పోశారు. ఎప్పుడైనా పనులపై శ్రద్ధ ఉండాలే కానీ భక్తులు బాగుండాలని కోరుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఎంపీపీ గొంది వాణిశ్రీ, మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివాసరెడ్డి, మేడారం సర్పంచ్ చొడెం బాబురావు, ఊరట్టం సర్పంచ్ గొంది శ్రీధర్, మండల మహిళా అధ్యక్షురాలు సోమనాగమ్మ, మాజీ ఎంపీటీసీ శూలం వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా ఇంచార్జ్ కోట నరేష్, జీడివాగు తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

- విగ్రహావిష్కరణకు అందరు తరలిరావాలి

- బిఆర్ఎస్ జిల్లా అధనక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

హనుమకొండలో బాలసముద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సుర్జిత్‌నగర్ అభివృద్ధి కమటీ వ్యవస్థాపక అధ్యక్షుడు కారు ఉపేందర్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14వ తేదిన 31వ డివిజన్ న్యూశాంపేటలో గల సుర్జీత్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు సంబంధించిన కరపత్రాలను మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్, బిఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహోన్నత వ్యక్తి అని అతని గొప్పతనం తరతరాలకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. దూర దృష్టి గల నాయకుడు మారతమే కాదని తాను సంఘసంస్కర్త, న్యాయ నిపుణుడు, ఆర్థిక వేత్త, పండితుడు కూడా అని అన్నారు. అన్యాయయానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, అందరికీ సామాజిక న్యాయం కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, సాధికారత వంటి ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అందుకోసం ఏప్రిల్ 14వ తేదిన బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శాయంపేట 31వ డివిజన్ సుర్జీత్ నగర్‌లో విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని సుజిత్‌నగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. రాభోయే తరాలకు స్పూర్తిగా ఉండడం కోసం భావితరాల భవిష్యత్తు కోసం అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ సుందర్‌రాజు యాదవ్, కార్పొరేటర్ సంకు నర్సింగ్, బిఆర్ఎస్ నాయకులు పులి రజినీకాంత్, జోరిక రమేష్, అనిల్, పురుషురాం, జానకిరాములు, సురావు కృష్ణ, శ్రీధర్, ఎర్ర చంద్రమౌళి, స్వామి, మల్లేషం, రగు, భాగ్యలక్ష్మి, కకరాజులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాలు జరుగుతున్న సందర్భంగా బుధవారము కాల్వశ్రీరాంపూర్ గ్రామంలో వెహికల్ ఇన్స్పెక్టర్ మధు, స్థానిక ఎస్సై శ్రీనివాసులు ఆటో డ్రైవర్స్, ఇతర వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదు వాహనాలు నడిపేటప్పుడు అన్ని నియమాలు నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని అందరి కుటుంబాల్లో సుఖ శాంతులు నింపాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అయిన డబ్లూఎస్ఐ నీలిమ, పిసి ఎస్ లక్ష్మీ రాజం, రజనీ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# బాలికలు లక్ష్య సాధన దిశగా కృషి చేయాలి: ఎమ్మెల్యే నాయిని

-ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



**ప్రభాతవార్త- సుబేదారి:**

బాలికలు లక్ష్య సాధన దిశగా కృషి చేసి భవిష్యత్ దిశా నిర్దేశం చేసుకోవాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ సాంకేతిక సంస్థ (ఎన్ఐటి) ఆడిటోరియంలో నిర్వహించిన వేడుకలు జిల్లా సంక్షేమ అధికారి కే.మధురిమ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ బాలికలు లక్ష్య సాధనలో అనేక అడ్డంకులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని అయితే వాటిని సవాల్‌గా స్వీకరించి అవరోధాలను అధిగమించి అనుకున్న లక్ష్యాలను సాధించి ఆదర్శంగా నిలవాలని అన్నారు. వచ్చే విద్యాసంవత్సరంలో పదవ తరగతి ఇంటర్మీడియట్‌లో జిల్లా స్థాయి అత్యుత్తమ ఫలితాలు సాధించబోయే వారికి తన జీవితంలో చెరొక లక్ష రూపాయలు చొప్పున నగదు ప్రోత్సాహాన్ని అందిస్తామని హామి ఇచ్చారు. జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ బాలికలందరికి ముఖ్యంగా సమాజానికి సావిత్రిబాయిపూలే ఆదర్శనీయమని, ఎన్నో అవరోధాలను అధిగమించి స్త్రీ విద్యకు పునాధి వేసిందని, తన జీవితాన్ని ఆదర్శంగా చేసుకొని జీవితంలో ఎదురయ్యే సమస్యలను చదువు అనే ఆయుధంతో సాధించవచ్చని, నేడు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కువ మంది ఐఎఎస్ అదికారులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని అందులో నేను ఒక్కరిని అని, ప్రణాళికా బద్దంగా చదివి ఈ స్థాయిలో ఉన్నామని బాలికలు ఆ దిశగా కష్టపడితే తప్పకుండా ఉన్నత స్థానంలో నిలుస్తారని అన్నారు.

# ప్రతి కుటుంబానికి ఇన్సూరెన్స్ ఆర్థిక భద్రతను కల్పిస్తుంది

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**

ప్రతి కుటుంబానికి లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్థిక భద్రత కల్పిస్తుందని, సంపాదించే వ్యక్తి ఏ కారణం చేతనైనా చనిపోతే కుటుంబానికి అండగా ఉంటుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఏజీఎం అట్ల సురేష్ అన్నారు. బుధవారం కాల్వశ్రీరాంపూర్ మండలం కునారం గ్రామానికి చెందిన కొట్టే అజయ్ గత మూడు సంవత్సరాల క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో రూ.30వేల పాలసీ తీసుకున్నారు. కొద్ది నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కాగా అజయ్ భార్య నామిని అయినా కొట్టే శిరీషకు రూ.7 లక్షల 36 వేల శ్రీరామ్ చెక్కును ఏటీఎం అట్ల సురేష్ అందజేశారు. నామిని కొట్టే శిరీషకు 12 సంవత్సరాలు ప్రతి నెలకు రూ.3వేల చొప్పున పింఛన్ వస్తుందని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబం ఆర్థిక భద్రతలో భాగంగా ఇన్స్యూరెన్స్ చేయించుకోవాలని కోరారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా ఇన్సూరెన్స్ అనేది మంచి పథకం అని అందరూ సంపాదించే దాంట్లో ఎంతో కొంత దాచుకోవాలన్నారు. తాము నడిపే వాహనాలకు ఇన్సూరెన్స్ చేసుకునే వారు, తనకు ఇన్సూరెన్స్ చేయించుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్‌లు గుర్రం శివ, గుండెల్లి అనిల్, పిట్టల శివకుమార్, నూనె ప్రశాంత్, డెవలప్మెంట్ ఆఫీసర్స్ వడ్లకొండ వివేక్, కర్రే కుమారస్వామి, గుజ్జు బుచ్చారావు, బాలే శివప్రసాద్, ఓజ్జ శ్రీనివాస్, అమ్ముల రమేష్, దూరం సతీష్, గరిగంటి సుమలత, సేల్స్ ఆఫీసర్స్ గాండ్ల శంకరయ్య, జనగామ శ్యామ్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రోడ్లపై ఆ(టో)గడాలు

-నిబంధనలు అతిక్రమిస్తున్న ఆటో డ్రైవర్లు
-పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తున్న వైనం
-ఇతరుల రాకపోకలకు తీవ్ర అంతరాయం

పరకాల- ప్రభాతవార్త:

పరకాల ట్రాఫిక్‌ను దాటి గమ్యస్థానాన్ని చేరుకోవడానికి వాహనదారులు, పాదాచారారులు పడే ఇక్కట్లు అన్ని ఇన్నీ కావు. ప్రధాన రోడ్డుపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఆటోవాలాలు మాత్రం సమయం సందర్భంగా లేకుండా రోడ్డు మధ్యలోకి ప్రయాణికులతో బేరాలు ఆడుతూ ఆటంకాలు సృష్టిస్తు న్నారు. ప్రధాన రోడ్డుపైనే ఆటోను నిలిపి ట్రాఫిక్‌కు అంత రాయం కలిగిస్తున్నారు. నడి రోడ్డుపై ఆటోను నిలిపి వేయడంతో ట్రాఫిక్‌కు అంత రాయం ఏర్ప డటంతో పాటు పాదచారులు ముందుకు సాగడానికి అవస్థలు పడుతున్నారు. పోలీసులు పలుమార్లు దాడులు నిర్వహించి ఆటో వాలాలకు చలానా విధించినా, కౌన్సిలింగ్ ఇచ్చినా వారిలో మాత్రం మార్పు రావడం లేదు. కౌన్సి లింగ్ ఇచ్చిన వారం రోజులు ఆటో డ్రైవర్లు మారినట్టు కనిపించినా ఆ తరువాత మళ్లీ మొదటికే వస్తుందని వాహనదారులు అంటున్నారు. పట్టణంలో బస్టాండ్ చౌరస్తా, వెల్లంపల్లి రోడ్డుతో పాటు ఇతర ప్రాంతాల్లో ఏదో ఒక సమయంలో



ఆటో డ్రైవర్లకు ఇతర వాహనదారులకు గొడవ అవుతూనే ఉంటుంది. పరకాలలో ప్రతి ఆదివారం సంత జరుగుతుంది. సంత నడపటానికి ఇబ్బం దులు పడుతున్న సమయంలో ఆటో వాలాలు వచ్చి మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వీరిని అదుపు చేసేందుకు ఏం చేయాలో తెలియక అధికారులు నానా అవస్థలు పడు తున్నారు. అధికారులు స్పందించి ఆటో వాలా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

# ప్రణాళికబద్ధంగా మున్సిపాలిటి అభివృద్ధి

-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్

మరిపెడ,జనవరి24,ప్రభాతవార్త

ప్రణాళికబద్ధంగా, దశలవారిగా మరిపెడ మున్సి పాలిటిని అభివృద్ధి పథంలో నడి పించే దుకు కృషిచేస్తానని అందుకు అనుగుణంగా అధి కారులు సహకరించాలని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ అన్నారు. బుధవారం మున్సి పాలిటిలోని ఎస్సి కమ్యూనిటి హాలులో మున్సి పల్ చైర్‌పర్సన్ సింధూరకుమారి అధ్య క్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన



హాజరై మాట్లాడుతూ మున్సిపాలిటి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసు కుంటా మన్నారు. వార్డుల వారికి సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషిచే స్తానన్నారు. మున్సిపాలిటి అన్ని హంగులతో తీర్చి దిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికా రులను ఆదేశించారు. రానున్న వేసవి దృష్ట్యా పట్టణ వాసులకు త్రాగునీటి సమస్య తలెత్త కుండా చర్యలు తీసుకో వాలని, పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించా లన్నారు. మున్సి పాలిటి అభివృద్ధికి సహక రించాలని, ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించా లన్నారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది, డిగ్రీ కళాశాల ఉపా ధ్యాయులు ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో తహశీల్దారు దొడ్డారపు సైదులు, మున్సిపల్ కమిషనర్ రాజు, వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# బాలికలు అన్నిరంగాల్లో ఉన్నతస్థానాన్ని అధిరోహించాలి

-అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్

జనగామ టౌన్, జనవరి 24 ప్రభాతవార్త :

సమాజంలో బాలబాలికలు సమానమని, బాలికలు అన్నిరంగాలలో ఉన్నతస్థానాన్ని అధి రోహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ ఆకాంక్షించారు. మహిళలు, పిల్లలు దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం జనగామ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ బాలిక దినో త్సవం కార్యక్రమాన్ని వికాస్ ఫార్మసీ కాలేజీలో జిల్లాసంక్షేమ అధికారి జయంతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్ హాజరై జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకుని "బేటీ బచావో బేటీ పడావో" నినాదంతో కూడిన పోస్టర్లపై సంతకాలు చేసి వాటిని ఆవిష్క రించారు. ఈసందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలకు సన్మానించారు. బాలికలచే కల్చరల్ ప్రోగ్రామ్స్, స్కిట్స్ ప్రద ర్శించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ మాట్లాడుతూ బాలిక విద్యను ప్రోత్స హిస్తూ పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, సమాజంలో బాలబాలికలు సమాన మని, బాలికలు అన్నిరంగాల్లో ఉన్నత స్థానాన్ని అధి రోహించాలని ఆయన ఆకాం క్షించారు. బాలికలు అన్ని వేళలా అప్ర మత్తంగా ఉండాలని, వారు వారి లక్ష్యాన్ని నిర్దేశించు కుని సాధనకొరకు కృషిచేయాలని, అధికా రులంతా బాలికల అభ్యున్నతికి తోడ్పా టును అందించాలని సూచించారు. ఆడపిల్లలపై ఇంకా కొన్నిచోట్ల జరిగే అఘాయిత్యాలు, భ్రూణ హత్యలు, పిండ నిర్ధారణ పరీక్షలు, పూర్తి స్థాయిలో నిర్మూలించుటకు సమాజంలో అవ గాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో బాల్యవివాహాలు, బాలల అక్రమ రవాణా, భిక్షాటన, అత్యాచారాలు, భ్రూణహత్యలు, బాలకార్మిక నిర్మూలన వేధింపులు, అక్రమ దత్తత నిర్మూలించి బాలికల




అభివృద్ధికి సమిష్టిగా కృషిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎల్.రవికాంత్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కవిత, శ్రీలత, డీఈవో కె.రాము, డీఐఈవో వినోద్‌కుమార్, గర్ల్‌చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ గౌసియాబేగం, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ ఎస్ఐ ఫిలిప్స్, గీతాంజలి స్కూల్ ప్రిన్సిపాల్, సఖీ అడ్మినిస్ట్రేటర్ రేణుక, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది కిషన్, పవిత్ర, ఐసీపీఎస్ సిబ్బంది హేమలత, బాలసదనం జడ్పీహెచ్ఎస్, గీతాంజలి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వీరభద్రస్వామిని దర్శించుకున్న ఎస్పి నాగరాజు

కురవి,జనవరి24,ప్రభాతవార్త

కురవి భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని బుధవారం ఎస్పి నాగరాజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. అనంతరం డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామ



చంద్రునాయక్‌ను మర్యాద పూర్వ కంగా కలిసి శాలువాతో సత్క రించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ సీటు కోసం ప్రయత్నాలు చేస్తున్నారని అందులో భాగంగానే జిల్లాకు వచ్చినట్లు ఎస్పి నాగరాజు అభిమానులు చెబుతున్నారు.

## ఎరువులు అధిక ధరలు,కృత్రిక కొరత సృష్టిస్తే డీలర్లపై చర్యలు తప్పవు

-పరకాల ఏడీ శ్రీనివాస్

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలం చర్లపల్లి,వరికోల్ గ్రామాల్లోని పర్టిలైజర్ షాపుల్లో వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తనిఖీలు నిర్వహించి షాపులోని రికార్డులను పరిశీ లించారు. ఎరువులు ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని, రైతులకు ఎరు వులతో ఇతర మందులు లింక్ చేయవద్దని రైతులు కోరిన ఎరువులను అమ్మాలని తెలిపారు. అధిక ధరలు, కృత్రిక కొరత సృష్టించినట్లయితే డీలర్లపై చర్యలు తీసుకోబడునని హెచ్చ రించారు.ప్రస్తుతం మండ లంలో ఎరువుల కొరత లేదని తెలియజేశారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

వరంగల్ ట్రాఫిక్ సిఐ పి.వెంకన్న

పోచమ్మ మైదాన్, జనవరి 24, ప్రభాతవార్త



వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసిపి భోజరాజు నేతృత్వంలో వరంగల్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ పిట్టల వెంకన్న వారి ఆధ్వర్యంలో వరంగల్ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా కాశీబుగ్గ నుంచి పోచమ్మ మైదాన్ వరకు గల రోడ్డుపై ట్రాఫిక్‌కు అంతరాయంగా ఉన్న బిల్డింగ్ మెటీరియల్స్‌ను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార సంస్థలకు అలాగే ఇతర వాణిజ్య సంస్థలు రోడ్డు పైన బిల్డింగ్ మెటీరియల్స్, ఇతర వస్తువులు వేసి ప్రజలకు, వాహనదారులకు ఎటువంటి ఆటంకం కలిగించ రాదని స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలను అరి కట్టడంలో భాగంగా వరంగల్ ట్రాఫిక్ పోలీసులు తీసుకునే చర్యలకు ప్రజ లంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటునమోదు చేసుకోవాలి

పరకాల, జనవరి 24, ప్రభాతవార్త



పరకాల పట్టణ పరిధిలోని అర్హులైన పట్ట భద్రులు ఓటరుగా నమో దు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పరకాల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి అన్నారు. బుధవారం 56వ బూత్‌లో పట్టభద్రులు ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 1.11.2020 నాటికి ముందు డిగ్రీ ఉత్తీర్ణత కలిగి ఉండాలని, ఇదివరకే పట్టభద్రుల ఓటరు నమోదైన మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఓటరు కార్డుతో పాటు ఉత్తీర్ణత పొందిన జిరాక్స్ కాపీలపై గెజిటెడ్ అధికారి చేత అటెస్టేషన్ చేసి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ సభ్యులు బొచ్చు కట్టయ్య, బొచ్చు అనంత్, బొచ్చు రాజు, బొచ్చు కవిత, బొచ్చు అనిల్, మడికొండ లలిత పాల్గొన్నారు.

## రైతు సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త



తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2024 సంవత్సర క్యాలెండర్ మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలంగాణ రైతు సంఘం ప్రభుత్వ దృష్టికి తేవాలని, రైతాంగ సమస్యల పరిష్కా రానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, జిల్లా ఉపాధ్యక్షులు కోరబోయిన కుమారస్వామి, జిల్లా నాయకులు సీహెచ్. నర్సింహారెడ్డి, కె.శ్రీనివాసరెడ్డి, ఈస్లావత్ నెహ్రూ, గొర్రె సంజీవరెడ్డి, లింగాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత ప్లాస్టిక్‌ను నియంత్రిద్దాం

## పర్యావరణాన్ని కాపాడుకుందాం సికెఎం ప్రభుత్వ కళాశాలలో ప్లాస్టిక్‌వాడకంపై అవగాహన సదస్సు



పోచమ్మ మైదాన్, జనవరి 24, (ప్రభాతవార్త

వరంగల్ నగరంలోని దేశాయిపేట్ సికెం ప్రభుత్వ కళాశాలలో ప్లాస్టిక్ వాడకంపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా 10 (టి) బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అజయ్ నంద కందూరి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ మహమ్మారి మన నిత్యయ జీవితంలో ఒ భాగమైపోయిందన్నారు. ప్లాస్టిక్ బక్కెట్, డబ్బాలు, సంచులు ఇలా ఇంట్లో ఏ మూల చూసినా కచ్చితంగా ఏదో ఒక రూపంలో ప్లాస్టిక్ కనిపిస్తూనే ఉందన్నారు. అయితే ప్లాస్టిక్ వస్తువుల కన్నా నిషేధిత ప్లాస్టిక్ సంచుల వాడకమే ప్రమాదమని సూచించారు. ప్లాస్టిక్ సంచులను విచ్చలవిడిగా వాడి పడేయడం ద్వారా రీ సైకిల్ చేసే అవకాశం లేపోవడం వలన భవిష్యత్‌లో పెను ప్రమాదం ఎదురవుతుందని హెచ్చరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శశిధర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచుల తయారీలో వివిధ రకాల రసాయ రంగులు, ప్లాస్టిసైజర్లు కలుతున్నారన్నారని, రసాయన రంగుల్లో ఆరోగ్యానికి హాని చేసే క్యాడ్మియం, సీసం వంటివి ఉండి ఇవి భూమిలో కలిసి పోవు అలాగే భూ సారాన్ని నాశం చేస్తాయన్నారు. ప్రతి ఏడాదిరెండు మిలియన్ల పక్షులు, సముద్ర జీవులు కేవలం ప్లాస్టిక్ సంచుల వలనే చనిపోతున్నాయని అందువల్ల ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా నిషేధించి ఆ స్థానంలో జనపనార సంచుల వాడకాన్ని పెంచాలని కోరారు. ముఖ్యంగా ఫ్రిబవరిలో జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరలో ప్లాస్టిక్ వినియోగం తక్కువ చేయడమే లక్ష్యంగా కళాశాల ఎన్‌సిసి విద్యార్థులు వారి భావి తరా లకు ముప్పు రాకుండా చూసు కుంటా మని, అందరికీ ప్లాస్టిక్ విని యోగంపై అవగాహన పెంచ తామని ప్రతిజ్ఞ చేయి ంచారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి కమాండర్ సతీష్ కుమార్, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## క్లాప్ కొట్టి సినిమా షూటింగ్ ప్రారంభించిన కొండా

పోచమ్మ మైదాన్, జనవరి 24, (ప్రభాతవార్త



ప్రముఖ నటి శ్యామల గణేష్ సమర్పణలో నిర్మిస్తు న్నటు వంటి పోస్ట్ ప్రొడక్షన్-1 సినిమా షూటింగ్ హన్మకొండ రాంనగర్‌లోని కొండా దంప తుల నివా సంలో బుధవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు క్లాప్ కొట్టి పోస్ట్ ప్రొడక్షన్-1 సినిమా షూటింగ్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సినిమా దర్శకుడు పార్థసైనా, (మునుపటి సినిమా మేకసూరి) హీరో ఆర్వీ చౌదరి, హీరోయిన్ ప్రియాంక రెహనా, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు, సినిమా యూనిట్ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. సినిమా మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# టీఎస్ఆర్‌టిసిలో ఘనంగా డ్రైవర్స్‌డే

ప్రభాతవార్త- బాలసముద్రం:



టిఎస్ఆర్‌టిసిలో అమిత ఉత్సాహభరితంగా డ్రైవర్స్‌డేని డ్రైవర్లతో పాటు కార్మికులందరు జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం జనవరి 24న డ్రైవర్స్‌డే జరుపుకోవడం ఆర్టీసిలో ఆనవాయితీ. ఈ డ్రైవర్స్‌డేని గతంలో వరంగల్ రీజినల్ మేనేజర్‌గా పనిచేసిన సూర్యకిరణ్ పునాది వేసి వెళ్లడం జరిగింది. నేడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలతో పాటు దేశం మొత్తం డ్రైవర్స్‌డేని ఈ రోజు జరుపుకోవాలని వారు తెలిపారు. వరంగల్ జిల్లాలో అన్ని డిపోలలో ఈ రోజు డ్రైవర్లు, కార్మికులు ఘనంగా డ్రైవర్స్‌డే జరుపుకున్నారు. రవాణా సంస్థలో బస్సులలో ప్రయాణం సురక్షితం సుఖవంతమని డ్రైవర్ నిరూపించారు. అంతేకాక ఆర్టీసి ఆదాయాన్ని పెంచడంలో, డిజిల్‌ను పొదుపు చేయడంలో డ్రైవర్లది ప్రముఖ పాత్ర. ప్రతి ఏటా ఇందనపులో ఆర్టీసిని గిన్నిస్‌బుక్‌లో స్థానం సంపాదించు కుంటుంది. ఉద్యోగుల్ని విద్యార్థులను, విద్యా ర్థులను, వృద్దులను పిల్లలను ప్రయాణికులందరిని సమ యానాకి ఇంటి గుమ్మం నుండి గమ్య స్థానానికి సురక్షితంగా చేరుస్తూ ప్రయాణికుల మన్ననలను పొందుతూ ఆర్టీసి సంస్థ పేరు ప్రఖ్యాతలు పెంచడంలో డ్రైవర్ల పాత్ర ఎనలేనిది. రథసారులు ఎంత మంది ఉన్నా రోడ్డులో రాత్రనక పగలనక నడిపి ఆర్టీసి రథసారథి పాత్ర మిన్న నీ కోసం ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ముఖ్యంగ కరోనా కోరలు చాచిన సమయంలోను నిబద్దతతో ప్రాణాలు పణంగా పెట్టి విదులు నిర్వహించిన ఘనత మీకే చెందుతుంది. ఆర్టీసి పురోగతిని నీ పురోగతిగా భావిస్తూ వృత్తే దైవంగా నిర్వహించే ఆర్టీసి వాహన చోదకుడా అందుకో వందనాలు. డ్రైవర్స్ డే సందర్భంగా ఆర్టీసి ఎండీవీసీ సజ్జనార్తో పాటు, తెలంగాణ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపకులు ప్రధాన కార్యదర్శి ఈ.అశ్వద్దామరెడ్డి, ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ ఈదురు వెంకన్న, ఎస్‌డబ్ల్యుఎస్ జనరల్ సెక్రటరీ వి.ఎస్.రావు, బహుజన వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరి సుద్దాల సురేష్, తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి హనుమంతు, ఐఎన్‌టిసి నాయకులు రాజిరెడ్డి, వరంగల్ రీజనల్ మేనేజర్ జై.శ్రీలత, డిప్యూటీ రీజినల్ మేనేజర్ కే.శరాజు, భానుకిరణ్, వరంగల్ వన్ డిపో మేనేజర్, వరంగల్ టూ డిపో మేనేజర్ హనుమకొండ డిపో మేనేజర్‌లతో పాటు నర్సంపేట డిపో మేనేజర్, భూపాలపల్లి డిపో మేనేజర్ పరకాల డిపో మేనేజర్, మహబూ బాబాద్ డిపో మేనేజర్, తొర్రూరు డిపో మేనేజర్, జనగామ డిపో మేనేజర్‌తో పాటు జిల్లాలోని అన్ని కార్మిక సంఘాల నాయకులు డ్రైవర్స్‌డే సందర్భంగా డ్రైవర్ మిత్రులందరికి శుభాకాంక్షలు తెలిపారు.



## సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కమిటీ

పోచమ్మ మైదాన్, జనవరి 24, (ప్రభాతవార్త



ఇటీవల జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఎన్నికల్లో గెలిచిన నూతన కమిటీ వారు బుధవారం వరంగల్ పోలీసు కమిషనర్ (సిపి) అంబర్ కిశోర్ ఝూను, సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారిని మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నూతన కమిటీకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. గ్రేటర్ నగరంలో క్రైమ్ ఆపడానికి పోలీసు ప్రజల మధ్య వారధిగా ఉంటూ మీ సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా ఉర్దూ జర్నలిస్టు అధ్యక్షులు మహ్మమద్ సాజిద్ పాషాతో పాటు జనరల్ సెక్రటరీ ఎం.ఎ.నయిమ్, ట్రెజర్ ఎండి.అమీర్, గౌరవ సలహాదారులు వహీద్ గుల్షన్, ఎస్ఎం సయిద్, ఇస్మాయిల్ జాబి, వైస్ ప్రెసిడెంట్ ఎండి.మునవార్, ఎండి.అక్రమ్, జాయింట్ సెక్రటరీ రియాజుద్దీన్, ఆర్గనైజర్ సెక్రటరీ నిజాం, జబ్బి, అంజత్, రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పార్టీ భలోపేతంపై కాంగ్రెస్ అదిష్టానం ఫోకస్

మొదటి పేజీ తరువాయి

ఏప్రిల్‌లో జరుగుతు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో ఉన్న 17 స్థానాలను తమ ఖాతాలో వేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డితో సహ ఏఐసిసి అదిష్టానం వ్యూహరచన చేస్తోంది. గతంలో ఎన్నడు లేని విధంగా గ్రామ బూత్ లెవల్ కన్వీ నర్లతో పాటు మండల జిల్లాస్థాయి కమి టీలను తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు సీఎం రేవంత్‌రెడ్డి గతంలోనే పటిష్టం చేశారు. మరింత పార్టీ భలోపేతా నికి గ్రామాల నుండి హైదరా బాద్‌కు తరళిరావాలని అది స్థానం పిలుపునివ్వడంతో గ్రామా లలో ఉన్న కాంగ్రెస్ సైనికులు పార్టీ శ్రేణులు ఎల్‌బి స్టేడి యంలో జరుగుతు సభకు ఓరుగల్లు ఉమ్మడి జిల్లా నుండి భారీగా



తరళ నున్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన జోష్ నెలకొంది. కాగా వరంగల్ ఉమ్మడి జిల్లాలో వరంగల్ మహబూబాబాద్ రెండ్లు పార్లమెంట్ స్థానాలు ఉండగా ఈ స్థానాలను కైవసం చేసుకోవటానికి కాంగ్రెస్ పార్టీ వ్యూహా త్మకంగా అడుగులు వేస్తుంది. కాంగ్రెస్ అదిష్టానం గెలుపు గుర్రాలకే టిక్కెట్ కేటాయిం చాలని తెలుస్తోంది. కాగా గతంలో



ఎంపిగా పనిచేసిన సిరిసిల్ల రాజయ్య, పార్లమెంట్ ఇంచార్జి దొమ్మటి సాంబయ్య ప్రొఫెసర్ గాదె దయాకర్ టిక్కెట్ కోసం ప్రయత్నాలు చేస్తుండగా సీఎం రేవంత్‌రెడ్డికి ఆత్మీయుడిగా ఉన్న అద్దంకి దయాకర్‌ను బరిలో దించాలని అదిష్టానం ఆలోచి స్తున్నట్లు తెలుస్తోంది. కాగా మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి గతంలో ఎంపిగా ఉన్న భలరామ్‌నాయక్, బెల్లయ్యనాయక్ తదితరులు పోటీ పడుతుండగా దీటైన అభ్యర్థి కోసం కాంగ్రెస్ పార్టీ అన్వేషిస్తుంది. కాగా నిర్మాణా త్మకంగా భలోపేతంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూసినప్పటికి పార్ల మెంట్ స్థానాలను కైవసం చేసు కోవడం కోసం అభ్యర్థుల అన్వే షణలో పడింది. కాగా రెండు స్థానాలను ఎలాగైన అత్యంత మెజార్టీతో గెలిపించుకోవాలని అధికార కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే వరంగల్ పార్లమెంట్ స్థానానికి మంత్రి కొండా సురేఖను ఇంచార్జిగా నియమించగా మహబూబాబాదర్ పార్లమెంట్ స్థానాలకు ఇంచార్జిగా మంత్రి పొంగులేటిని నిర్మించిన విషయం విధితమే. రాభోయే పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా గ్రామస్థాయి నుండి నిర్మాణాత్మకంగా పార్టీని భలోపేతం చేయడం కోసం తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్‌ఖర్గే దిశానిర్దేశం చేయనున్నారు.

## రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, జనవరి 24, (ప్రభాతవార్త



హైదరా బాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సచి వలయంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభా కర్‌ని వారి ఛాంబ ర్‌లో కలిసి నియోజ కవర్గ అభివృద్ధికి సంబం ధించిన పలు విష యాలపై నర్సం పేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చర్చించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త



# అఖిల భారత యాదవ సంఘం మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ

**దేవరుప్పుల, జనవరి 24 (ప్రభాతవార్త) :** దేవరుప్పుల మండలకేంద్రంలోని అక్షర గార్డెన్స్ లో అఖిలభారత యాదవసంఘం మహాసభ 2024నూతన సంవత్సర క్యాలెండర్ను బుధవారం యాదవ సంఘం విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు తోటకూరి పాండు కృష్ణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, పాలకుర్తినత నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షులు ఎల్లబోయిన గిరియాదవ్ పాల్గొని మాట్లాడారు. యాదవులు రాజకీయంగా చైతన్యవంతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రభుత్వం ఇచ్చే ఫలాలను అందిపుచ్చుకుని అన్నిరంగాల్లో ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు. యాదవులు ఆర్థికంగా అన్నిరంగాలలో అభివృద్ధి



చెందినందుకు ప్రతీ ఒక్కరు సహకరించు కోవాలన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం ముఖ్యనాయకులు నుడిగెల హనుమంతు, జక్కుల గంగరాజు, కాసాని సతనతయ్య, దూదిమెట్ల సోమలింగం, పులిగిల్ల సారయ్య, పులిగిల్ల వెంకన్న, తోటకూరి వెంకన్న, తోటకూరి రమేష్, తోటకూరి మహేష్,దామోదర్ కాసాని రాజు, యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నీటిశుద్ధి కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన

**జనగామ టౌన్, జనవరి 24 (ప్రభాతవార్త) :**



మండలకేంద్రంలోని అక్కరాజుపల్లి గ్రామంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పాటు చేయనున్న మినరల్ వాటర్ప్లాంట్ ఏర్పాటుకు బుధవారం సంస్థ ఇన్చార్జి బాల మోహన్రెడ్డి స్థల పరిశీలన చేశారు. ఈసందర్భంగా గ్రామసర్పంచ్ వీరేందర్ ప్లాంట్ స్థల తీర్మానం బాలమోహన్రెడ్డికి అందచేశారు. ఈకార్యక్రమంలో రెయిన్బో అధ్యక్షుడు అంకం రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ జొన్నగోని రవీందర్, గ్రామస్తులు పోషయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనగామ కేజీబీవీలో జాతీయ బాలికాదినోత్సవ వేడుకలు

**జనగామ రూరల్, జనవరి 24 (ప్రభాతవార్త) :**



బాలికలు అన్నిరంగాలలో ముందుండాలని ఎస్ఐ శ్వేత అన్నారు. జనగామ కేజీబీవీలో జాతీయ బాలికా దినోత్సవ వేడుకలను ప్రత్యేక అధికారిణి డి.రాణి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ శ్వేత, ఏఎస్ఐ మనోహర్ హాజరయ్యారు. ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ బాలికలు అన్నిరంగాలలో ముందుండాలని, ఇందుకు వారికి ఆత్మవిశ్వాసంతోపాటు ధైర్యం, మంచి ప్రవర్తన ముఖ్యమని తెలిపారు. బాలికలకు విద్య అనేది ఎవరిమీద ఆధారపడకుండా బ్రతకడానికి ఎంతో తోడ్పడుతుందని తెలియచేశారు. ఆడపిల్లలు చదువుకుని మంచి ఉన్నతస్థాయిలో ఉంటే ఎంతో విలువ, గౌరవం అందుకుంటామని వివరించారు. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డి.రాణి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్యకేంద్రంలో కాయకల్ప కార్యక్రమం

**పాలకుర్తి, జనవరి 24 (ప్రభాతవార్త) :** పాలకుర్తి మండలకేంద్రంలోని సామాజిక ఆరోగ్యకేంద్రంలో బుధవారం రోజున కాయకల్ప అనే కార్యక్రమం నిర్వహించారు. ఆస్పత్రి ఆవరణలో పరిసరాల పరిశుభ్రత గురించి, ఆస్పత్రి లోపలి శుభ్రత, విధివిధానాల గురించి పరిశీలనకు ప్రత్యేక అధికారులు మహబూబాబాద్ జిల్లా నుంచి సందర్శించారు. డీసీహెచ్ఎస్ డాక్టర్ సుగుణాకర్రాజు, పాలకుర్తి సీహెచ్సీ సూపరింటెండెంట్ డాక్టర్ లింగమూర్తి, జనరల్ సర్జన్ డాక్టర్ విజయకుమార్, డాక్టర్ రాహుల్, డాక్టర్ రాకేష్, సిబ్బంది పాల్గొన్నారు.




## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎనిమియా ముక్త్ భారత్

**జనగామ టౌన్, జనవరి 24 (ప్రభాతవార్త) :**



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాలస్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా "ఎనిమియా ముక్త్ భారత్" కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ శ్రీదేవి బుధవారం జనగామ పట్టణంలోని ధర్మకంచలోగల జ్యోతిరావు బాపులే రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రారంభించారు. ఈసందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ బుధవారం నుంచి 8వ తరగతి నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి రక్తహీనతను గుర్తించడం జరుగుతుందని, లోపాలు ఉన్నవారికి మాత్రలు, ఇతర చికిత్సలు, ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అధిక రక్తహీనతతో బాధపడుతున్న వారిని ఆస్పత్రులకు తరలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఎనిమిది ఆర్బీఎస్కె బృందాలు పాల్గొంటాయని డీఎంహెచ్ఓ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్, ఆర్బీఎస్కె నోడల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీవాణి, పాఠశాల ప్రిన్సిపాల్ దేవయ్య, డాక్టర్ అశోక్, సాయికుమార్, కృపాకర్, ఫార్మాసిస్టులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు అన్నిరంగాల్లో రాణించాలి

**తరిగొప్పుల, జనవరి 24 (ప్రభాతవార్త) :**



బాలికలు చదువుతోపాటు అన్నిరంగాల్లో లక్ష్యాన్ని ఎంచుకుని రాణించాలని ఎస్ఐ దూదిమెట్ల నరేష్ అన్నారు. మండలకేంద్రంలోని అబ్దుల్నాగారం గ్రామశివారు కస్తూర్బా గాంధీ బాలికల వసతి విద్యాలయంలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బుధవారం ఎస్ఐ నరేష్ పాల్గొని మాట్లాడుతూ బాలికలు సామాజిక అవగాహన, ఆత్మ సంరక్షణ విశ్వాసంతో ఎదగాలని, విద్య, ఆరోగ్యరంగాల్లో చురుకుగా ఉంటూ తాము కోరుకునే స్థాయికి చేరాలని పేర్కొంటూ సైబర్ నేరాళ్లు, డయల్ 100, బాల్యవివాహాలు, సామాజిక మాధ్యమాల వాడకం తదితర అంశాలపై దాదాపు 130విద్యార్థి బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గౌస్పాషా, ఎం.శ్రీనివాస్, పాఠశాల ఎస్ఓ రజిత, హేమలత, అరుణ, జ్యోతి, శోభారాణి, ఉపేంద్ర, సుహిత పాల్గొన్నారు.

## ఆలేటి ఎల్లమ్మ తల్లి ఆదాయం రూ.3.89లక్షలు

**పాలకుర్తి, జనవరి 24 (ప్రభాతవార్త) :**



మండలంలోని బొమ్మెర గ్రామ శివారులో జరిగిన ఆలేటి ఎల్లమ్మ జాతరకు వేలంపాట ద్వారా రూ.1.23లక్షలు, పట్నాలు రూ.59వేలు, పుట్టువెంట్రుకలకు రూ.6,500, హుండీ లెక్కింపు ద్వారా రూ.2లక్షల 6వేల 14రూపాయలు, మొత్తం ఆదాయం 3లక్షల 89వేల 114 రూపాయలు వచ్చినట్లు గ్రామసర్పంచ్ జలగం నాగభూషణం తెలిపారు.

## కర్పూరీ ఠాకూర్కు భారతరత్న పురస్కారం అభినందనీయం

**జనగామ టౌన్, జనవరి 24 (ప్రభాతవార్త) :**



బీహార్ మాజీ ముఖ్యమంత్రి, నాయిబ్రాహ్మణుల ముద్దుబిడ్డ, ఆదర్శప్రాయుడు కర్పూరీ ఠాకూర్ భారతరత్న రావడం బలహీనవర్గాల సమాజానికే కాకుండా యావత్ భారతదేశానికి ఆనంద దాయకమని జనగామ జిల్లా నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జిల్లెల్ల గణేష్, కొత్తపల్లి అభినాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయంకోసం నిర్విరామంగా కృషిచేసిన గొప్ప మహా నాయకునిగా పేరుపొందిన మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాగూర్ శతజయంతి సందర్భంగా భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో గౌరవించడం ఆనంద దాయకమన్నారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేశారు.

## కాంగ్రెస్పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**తరిగొప్పుల, జనవరి 24 (ప్రభాతవార్త) :**



కాంగ్రెస్పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప రెడ్డి ఆదేశానుసారం మండల కోఆర్డినేటర్ వగలబోయిన యాదగిరి సమక్షంలో మండల పరిధిలో ని జాల్బాయి తండాలో నూతన గ్రామ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడుగా జరుపల రవి, ఉపాధ్యక్షుడుగా సభావట్ హన్మంత్, సలహాదారుడుగా భూక్య రమేష్, కోశాధికారిగా సభావట్ బాలును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షుడు జరుపుల రవి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పింగిలి ఇంద్రారెడ్డి, మంద చంద్రయ్య, పోషయ్య, దేవేందర్, రమేష్, బాలు, రవి, రాజు, హరిలాల్, సభావట్ శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

# అందని వేతనాలు- పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన

**చెన్నారావుపేట, జనవరి 24, ప్రభాతవార్త**

నెలల తరబడిగా వేతనాలు రాకపోవడంతో పారిశుద్ధ్య కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంఘటన చెన్నారావుపేట గ్రామంలో బుధవారం నెలకొంది. చెన్నారావుపేట గ్రామపంచాయతీలో 9మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. ఉదయం లెచింది మొదలు నీటి సరఫరాతో పాటు చెత్తాచెదారాన్ని తొలగిస్తూ పారిశుద్ధ్య నివారణ వంటి పనులను వీరు నిరంతరం నిర్వహిస్తుంటారు. గ్రామ పరిధిలోని ఈర్యతండా, రాజీవ్‌నగర్ కాలనీలో అందుబాటులో ఉంటూ పనులు చేయాల్సి ఉంటుంది.

**-8 నెలలుగా అందని వేతనాలు..**

కాగా 1 కాదు, 2 కాదు, ఏకంగా 8నెలలుగా వేతనాలు రావడం లేదని కార్మికులు వాపోతున్నారు. ప్రతి నెల రావాల్సిన వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందంటున్నారు. వేతనాలు అందివ్వాలని గ్రామ సర్పంచ్‌కు పంచాయతీ కార్యదర్శికి చెప్పినా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. కాగా స్థానిక గ్రామపంచాయతీ వద్ద బుధవారం వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. రేపు మాపు అంటూ నచ్చచెబుతున్నారు తప్పా వేతనాలు ఇవ్వడం లేదంటున్నారు. పనిచేయని పక్షంలో చర్యలు తీసుకోవాలి తప్పా ఇలా వేతనాలు ఆపడం సరికాదంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వేతనాలు వచ్చేలా చూడాలని వారు వేడుకున్నారు.



# మతోన్మాదాన్ని దేశం నుంచి తరిమివేయాలి

**నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త**

మతోన్మాదాన్ని దేశం నుంచి తరిమివేసి అన్ని మతాల ప్రజలు ఐక్యంగా, కలిసికట్టుగా జీవించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రముఖ విద్యావేత్తలు షేక్ జావిద్, గుంటి రాచందర్‌లు అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా నర్సంపేట మండల కేంద్రంలోని ప్రజ్ఞా జూనియర్ కళాశాలలో జైహో జైమో హిందూ, ముస్లిం ఏక్‌హో అని జైహో జైహో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 91 సంవత్సరాల క్రితం దేశం కోసం చిరునవ్వుతో ప్రాణాలు అర్పించారు. ఒకరి గీతనీ, మరొకరు ఖురాన్‌నీ పఠిస్తూ... దీరులుగా ఉరికంబానికి నడిచారు. హిందూ, ముస్లిం ఐక్యతని స్థాపించారు. ఇదే మా ఆఖరి కోరిక. మా స్మృతి చిహ్నం కూడా ఇదే కాగలదని అంతిమ సందేశమిచ్చారు. రండి, అష్ఫాక్-బిస్మిల్ బాటలో నడుద్దాం! మతోన్మాదాన్ని మన దేశం నుండి తరిమేద్దాం! అష్ఫాక్-బిస్మిల్, స్వామీవివేకనంద, నేతాజీ, గాంధీ-గఫర్‌ఖాన్, తదితర మహనీయుల స్మృతిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో డిసెంబర్ 19 నుంచి జనవరి 30 వరకు హిందూ- ముస్లిం సమైక్యతా దినాలుగా పాటిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి నోమన్, ప్రణయ్‌దీప్, మల్లేశం, సాయికుమార్, సందాని, అర్షద్, షమేమ్, అంకుస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యవిశ్వాన్ని గెలిచే బలాన్ని ఇస్తుంది

**నల్లబెల్లి, జనవరి 24, ప్రభాతవార్త**

చదువుల తల్లి సరస్వతిని నమ్ముకుంటే ఆ విద్య విశ్వాన్ని గెలిచే బలాన్ని అందిస్తుందని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బుధవారం ప్రపంచ చదువుల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక శాఖ గ్రంధాలయం ఆవరణంలో చదువుల తల్లి సరస్వతికి పూలమాల వేయడంతో పాటు భారత రాజ్యాంగ పుస్తకం, మహామవు8లు రాసిన పుస్తకాలను పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బట్టు సాంబయ్య మాట్లాడుతూ ఎవరో దోచుకోనేది తరగని గని విద్య అని ఎందరో మహానుభావులు నిరుపేదల కుటుంబంలో జన్మించి చదువునే నమ్ముకొని ఉన్నత స్థాయికి ఎదిగి ప్రపంచాన్ని శాసించే విధంగా ప్రపంచాన్ని నడిపించే విధంగా దిక్సూచిగా ఎదిగారని ఆయన గుర్తు చేశారు. విద్యాతో అంతరిక్ష ప్రయాణాన్ని మొదలుకొని భూగర్భ మార్పులను సైతం విద్యావంతులు కనుగొన్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. దీనిని పురస్కరించుకొని అంతర్జాతీయ చదువుల దినోత్సవం జనవరి 24 సందర్భంగా చదువుల తల్లి సరస్వతితో పాటు పలు పుస్తకాలకు ప్రత్యేక పువ్వులతో పూలజల్లు కురిపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పరికి రత్నం, నాగెల్లి సురేష్, బాబు, వివిధ సంఘాల నాయకులు గుమ్మడి వేణు, రాయరాకుల సంతోష్, అడ్డకట్ల రాజు, మేకల రాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## వీవోఏలకు సమీక్షా సమావేశం



**చెన్నారావుపేట, జనవరి 24, ప్రభాతవార్త**

పనుల పురోగతి యాప్‌ల నిర్వాహణపై వీవోఏలకు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామీణ పేదరిక నిర్మూళన సంస్థ ఆశాజ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు హైమ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. సఖి సిబ్బందితో వారికి అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఎం ముక్కెర ఈశ్వర్ మాట్లాడుతూ యాప్‌లపై శిక్షణ పూర్తి చేసుకొని త్వరితగతిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. తమ యొక్క రోజువారి కార్యక్రమాల నిర్వాహణ ఎప్పటికప్పుడు ఆయా యాప్‌లలో నమోదు చేయాలన్నారు. దీనిపై ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు ఉంటాయన్నారు. కాగా యాప్‌ల నిర్వాహణ ఎలాంటి సందేహాలు ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని సిబివో ఆడిటర్ వెంకట్ వారికి క్లుప్తంగా వివరించారు. అలాగే సఖి కార్యాలయం నుండి నిర్వహించే కార్యక్రమాలపై సోషల్ కౌన్సిలర్ నూర్జహాన్, నిర్మళదేవిలు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ముంజ లక్ష్మి, సీసీలు కట్టయ్య, మంజుల, శ్రీలత, ఎంఎస్‌ఏ రజిత, ఉమ పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవం

**నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త**




పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవం జనవరి 24 సందర్భంగా స్వయంకృషి సహకారంతో బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆడపిల్లల రక్షణ, ఆడపిల్లల అభివృద్ధి కొరకు సమాజంలోని ప్రతీ ఒక్కరు పాటుపడాలని పిలుపు నిచ్చారు. ఆడపిల్లలపైన వివక్షతను విడనాడి మగపిల్లలతో సమానంగా పెంచి అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని కోరారు. ఆడపిల్లలు ధైర్యంగా సమస్యలను ఎదిరించే స్థాయికి ఎదగాలని తెలిపారు. అనంతరం బాలికలచే ఆడపిల్లల రక్షణ గురించి ప్రతిజ్ఞ చదివించారు. ఆడపిల్లలు తమకు ఎలాంటి ఆపదలు, సమస్యలు ఎదురయినా వెంటనే చైల్డ్‌హెల్ప్‌లైన్ 1098, పోలీస్ 100 టోల్ ఫ్రీ నెంబర్స్‌కి కాల్ చేసి సమాచారం అందించి సహాయం తీసుకొని రక్షణ పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతారావు, ఉపాధ్యాయులు నరేందర్, ఉపాధ్యాయ సిబ్బంది, బాలికలు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త



## నాల్గవ అంగన్వాడీ కేంద్రంలో జాతీయ బాలిక దినోత్సవం

**నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త**



జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా నర్సంపేట ప్రాజెక్టు పరిధిలోని రామాలయం పాఠశాల ఆవరణంలో గల నర్సంపేట 4వ అంగన్వాడీ కేంద్రంలో బాలికలు, వారి తల్లిదండ్రులతో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వీ.సతీష్‌కుమార్, స్థానిక అంగన్వాడీ టీచర్ నల్ల భారతి మాట్లాడుతూ ఆడపిల్ల ప్రతి ఇంటికి ఒక వరం లాంటిదని, వారిని సంరక్షించి ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దాడంలో తల్లిదండ్రులతో పాటు ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆడపిల్లల పెళ్లి కోసం డబ్బులు దాచాలి అనుకోవడం కంటే వారి చదువులకు వారి అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని తెలిపారు. ఒక పండగ వాతావరణంలో అంగన్వాడీ కేంద్రం పరిధిలో తల్లిదండ్రులు అందరు వచ్చి మొక్కను నాటినందుకు, అమ్మాయిలపై ప్రత్యేక శ్రద్ధ చూపించినందుకు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రవీందర్, ఆయా సునీత, ఏఎల్‌ఎమ్ఎస్సీ సభ్యులు గడ్డం భవాని, క్యాతంతేజశ్రీ, తల్లిదండ్రులు నగనూరి శ్రీనివాస్, మౌనిక, గుగులోతు భీమ్‌సింగ్, కృషిత, కంకణాల విజయ్, పులిపాక రవి, మారుపెల్లి సుజిత, దేవరకొండ శిరీష, కట రమ్య, పిట్టల రవళి, కటకం భవాని, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## గతి తప్పిన నవలను రాసిన మామిడాల శైలజ అసిస్టెంట్ ప్రొఫేసర్

**నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త**



నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) ప్రిన్సిపాల్ డా.మల్లం నవీన్ అధ్యక్షతన రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలైన శ్రీమతి మామిడాల శైలజ రచించిన గతి తప్పిన రుతువు నవలను ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈ నవల జనవరి 22న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన గిడుగు రామమూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నవలల విభాగంలో ప్రతిష్టాత్మక గిడుగు జాతీయ సాహితీ పురస్కారాన్ని పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఇతర అధ్యాపక బృందం శైలజను అభినందించారు.

## తీన్‌మల్లన్నను కలిసిన మెపా సంఘం బాధ్యుడు

**చెన్నారావుపేట, జనవరి 24, ప్రభాతవార్త**



ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫేషనల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ బుధవారం హైదరాబాద్‌లో తీన్‌మార్ మల్లన్నను కలిసి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్ర జనాభాలో అధిక శాతం ఉన్న ముదిరాజ్‌లు అభివృద్ధిలో రిజర్వేషన్లలో అన్యాయం జరుగుతుందన్నారు. ముదిరాజ్ కులస్తులను బీసీ-బీ నుండి బీసీ-ఎలోకి మార్చాలని సూచించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫేస్టోలో ప్రకటించిన విధంగా జీవో నెంబర్ 15ను అమలు చేయాలన్నారు. ముదిరాజ్‌లకు జనాభ ప్రకారం రిజర్వేషన్లు అందించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం ముదిరాజ్ కులస్తులు కాంగ్రెస్‌కు మద్దతుగా ఉంటారన్నారు. ఇందుకు స్పందించిన తీన్మార్ మల్లన్న ముఖ్యమంత్రితో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని హామి ఇవ్వడం జరిగిందన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# జిల్లా కేంద్రంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

-రెండు నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యనారాయణ

-రెడ్‌క్రాస్ సొసైటీ భవనానికి రూ.10లక్షల సీడీఎఫ్ నిధులు



భూపాలపల్లి రూరల్, జనవరి 24, (ప్రభాతవార్త)

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో బుధవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని, మహిళలందరూ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని అందులో భాగంగానే భూపాలపల్లి డిపోకు రెండు నూతన బస్సులు వచ్చాయని మేడారం, భద్రాచలంకు సర్వీసులు నడుస్తాయని ప్రజలదరూ ఆర్టీసీని వినియోగించుకోవాలన్నారు. జిల్లాకేంద్రంలోని రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో భవనానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమాలలో ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ, రెడ్‌క్రాస్ ఈసీ మెంబర్ ఈవి శ్రీనివాస్, డా.కిరణ్, డా.శ్రీనివాస్, మూర్తి, కాంగ్రెస్ పార్టీ పిసిసి మెంబర్ చల్లూరి మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొమురయ్య, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజల రవీందర్, నాయకులు బుర్ర అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు

పాలకుర్తి, జనవరి 24 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలో జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా కేజీబీవీ పాలకుర్తి నందు నేషనల్ గర్ల్‌చైల్డ్ సందర్భంగా బాల్యవివాహాలు వాటివల్ల ఎదురయ్యే అవరోధాలు, లింగవివక్ష మొదలగు అంశాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ స్ఫూర్తి స్పందన, రమణ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు రజిత, సరిత, స్పెషల్ ఆఫీసర్ నవీన, టీచర్లు హైమావతి, సంధ్య, సుప్రియ, వాణిశ్రీ, ఆశ్లేష, మానస, సరిత, శైలజ, స్వప్న, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం జరుపాలి

బచ్చన్నపేట, జనవరి 24 ప్రభాతవార్త :



మండలంలోని అన్ని గ్రామాల్లో బీఎల్‌ఓలు నేడుడు ఘనంగా 14వ జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించాలని తహసీల్దార్ విశాలాక్షి సూచించారు. బుధవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని 26గ్రామ పంచాయతీల్లోని 47పోలింగ్ కేంద్రాల్లో ఉదయం ప్రజలందరిని కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. ప్రతీ కేంద్రంలో ముగ్గులు వేయించాలన్నారు. అదేవిధంగా ఓటర్లచే ప్రతిజ్ఞలు చేయించాలన్నారు. ప్రతీ బీఎల్‌వో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం

పాలకుర్తి, జనవరి 24 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలం దుబ్బతండా ఎస్‌పీ గ్రామశివారు కేవ్లా తండాలో బానోతు జమ్ము అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ ధర్మం పరిరక్షణ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు బానోతు మహేందర్ నాయక్ 50కేజీల బియ్యం, రూ.2వేలు ఆర్థికసాయంతోపాటు రోజువారి నిత్యావసర సరుకులను అందచేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు గుగులోతు వీరేష్, జాటోతు రాహుల్, భూక్య వెంకట్, లకావత్ వెంకట్, లకావత్ నాగరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తిదారుల నూతన కమిటీ

బచ్చన్నపేట, జనవరి 24 ప్రభాతవార్త :

మండలంలోని ఆలింపూర్ గ్రామంలో ఎంపీసీఎస్ విజయ డైరీ పాల ఉత్పత్తిదారుల నూతన అధ్యక్షుడు, పాలకవర్గం డైరెక్టర్లను సూపర్‌వైజర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడుగా ఉమ్మెంతల ఉపేందర్‌రెడ్డి, డైరెక్టర్లుగా జ్యోతి భాస్కర్, మహంకాళి ఆంజనేయులు, పాతూరు చిన్నరాంరెడ్డి, ఎలికట్టె సత్తయ్య, పర్వతం పాపయ్య, పాతూరి రాంరెడ్డి, అన్నబోయిన బాలయ్య,ఎలికట్టె శాంతయ్య, చల్ల రాజిరెడ్డి ఎన్నికయ్యారు.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

-మూడు కిలోల ఎండు గంజాయి పట్టివేత

-మండలంలోని తిరుమలగిరి ఆర్చి వద్ద స్వాధీనం

రేగొండ, జనవరి 24, ప్రభాతవార్త



అక్రమంగా నిషేధిత ఎండు గంజాయిని రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను భూపాలపల్లి సిసిఎస్ పోలీసులు, రేగొండ పోలీసులు కలిసి అరెస్ట్ చేశారు. రేగొండ మండలం పరకాల-భూపాలపల్లి రహదారి తిరుమలగిరి ఆర్చి వద్ద అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ఎస్సీ బంజారా గ్రామానికి చెందిన పోడియం రమేష్, ఆటో డ్రైవర్‌గా పని చేసే అదే జిల్లా కొత్తగూడెం జంగాల కాలనీకి చెందిన ఉప్పు సాయి, భద్రాద్రి కొత్తగూడెం ఎస్సార్ కాలనీకి చెందిన కణతి రమణలు ఎండు గంజాయిని రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు సిసిఎస్ సిఐ పులి వెంకట్, రేగొండ ఎస్సై ఎన్ రవికుమార్‌లు మండలంలోని తిరుమలగిరి ఆర్చి వద్ద వాహనాల తనిఖీ చేయగా అనుమానస్పదంగా కనిపించారు. ఈముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారించగా వారివద్ద రెండు గంజాయి ప్యాకెట్లు దొరికినట్లు తెలిపారు. వారి వద్ద ఉన్న రెండు సెల్‌ఫోన్‌లను గంజాయిని స్వాధీనం చేసుకొని ఎన్‌డిపిఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిసిఎస్ సిఐ పులి వెంకట్, ఎస్సై రవి కుమార్ తెలిపారు.

## రక్తహీనత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

-జిల్లా వైద్యాధికారి మధుసూదనా చారి

రేగొండ, జనవరి 24, ప్రభాతవార్త

బాలికల్లో రక్తహీనత రాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి మధుసూదనా చారి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని కస్తూరాబా గాంధీ గురుకుల పాఠశాలలో పిహెచ్‌సీ వైద్యాధికారిని డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో ఉనీమియా ముక్త భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిహెచ్‌ఈఓ శ్రీదేవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లాంగారెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ సుధా, రామస్వామి, ఏఎన్ఎం యాదలక్ష్మీ, స్వాతి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



## నూతన ఓటుహక్కును నమోదు చేసుకోవాలి

పాలకుర్తి, జనవరి 24 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలపరిధిలో ఓటుహక్కు కలిగి ఉన్న డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హతలు కలిగి ఉన్న గ్రాడ్యుయేట్స్‌లు డిగ్రీ జనవరి 11, 2020నాటికి పూర్తిచేయబడి ఉన్న ప్రతీ ఒక్కరు రాబోయే వరంగల్,ఖమ్మం, నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఎన్నికలలో ఓటుహక్కు పొందుటకు ఫిబ్రవరి 6న తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా గానీ ఫామ్ 18 దరఖాస్తు నింపి నేరుగా తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

## మోడల్ పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గణపురం, జనవరి 24, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరంకి గాను 2024-25లో 6వ తరగతిలో 100సీట్లకి ఏడు నుండి పదవ తరగి గత ఖాళీ సీట్లకు ఫిబ్రవరి 22వ తారీఖు వరకు సంబంధిత వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సుమన్ తెలిపారు. పాఠశాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలోని పేద విద్యార్థిని, విద్యార్థులకు ఆంగ్లమాధ్యమంలో నాణ్యమైన విద్యతోపాటు ఉచిత మధ్యాహ్న భోజన పథకం, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. కావున మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ ప్రకటనలో పేర్కొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

గణపురం, జనవరి 24, ప్రభాతవార్త

ద్విచక్ర వాహనం అదుపుతప్పి తీవ్ర గాయాలై వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం,,మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన మామిడి పవన్ సింగరేణి ఓసీ త్రీలో ప్రైవేట్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈనెల 16న రోజు మాదిరిగానే పవన్ డ్యూటీకి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో ఓపెన్‌కాస్ట్ గేటు వద్ద రోడ్డుపై ఉన్న గుంతను గమనించక వేగంతో అదుపు తప్పి కింద పడిపోగ పవన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న వ్యక్తి తమ ఇంటికి సమాచారాన్ని చేరవేయగా వెంటనే గాయాలైన పవన్‌ను సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు పవన్ మామ పాశం సాంబయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆర్టీసీ డ్రైవర్లకు ఘన సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 24 :

మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో డ్రైవర్స్ డే సందర్భంగా పలువురు డ్రైవర్లను బుధవారం ఘనంగా సన్మానించారు. అనంతరం మణుగూరు సీఐ ఏ.రమాకాంత్ మాట్లాడుతూ డ్రైవర్లు ఏకాగ్రతను కోల్పోవద్దన్నారు. ఎంతో కష్టతరమైన డ్రైవర్ పని అన్నారు. ప్రయాణికులందర్నీ రాత్రి వేళలో నిద్రిస్తున్న సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్, పీవీ రెడ్డి, లూర్థయ్య, బి.సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బాలరాముని ప్రతిష్ట విజయోత్సవ వేడుకలు



**మహబూబాబాద్,జనవరి24,ప్రభాతవార్త**

హిందువుల ఆరాధ్యదైవం శ్రీరాచంద్రుల వారి రామ ప్రాణ ప్రతిష్ట పూర్తి అయి ములవిరాట్టు విగ్రహ ప్రతిష్ట విజయవంతంగా జరిగిన సందర్భంగా బుధవారం దళిత హిందు పరిషత్ ఆధ్వర్యంలో బాలరాముడి ప్రాణప్రతిష్ట విజయోత్సవ వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటి పరిధిలోని భక్తహనుమాన్, రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇందిరా కాలనీ, మూడుకోట్ల సెంటర్, మిల్ట్రి కాలనీల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. గతంలో మహబూబాబాద్ పోలీస్ అధికారిగా విధులు నిర్వహించి ఈ ప్రాంత ప్రజల ప్రశంసలు అందుకొని ప్రస్తుతం హైద్రాబాద్ ఎస్పిగా పనిచేస్తున్న నాగరాజు జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఆయనకు డిహెచ్‌పి కార్యనిర్వహక్ గొర్రె చిట్టిబాబు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు ఇరుకుల్ల లక్ష్మి, ప్రధాన కార్యదర్శి సుగుణలు అయ్యోధరాముని మంగళ శాసనములు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మహబూబాబాద్ ప్రాంత ప్రజల ఆధరాభిమానాలు ఎప్పటికి మరువలేనని ఆ భగవంతుడు తనకు అవకాశం కల్పిస్తే మరెన్నో సేవలు అందిస్తానని అన్నారు. ఇంతకాలం పోలీస్ అధికారిగా సేవలందించి ప్రజల అభిమానాన్ని చురగొన్న ఎస్పి ప్రజాసేవలో ఉన్నత పదవులు అదిరోహించాలని డిహెచ్‌పి నిర్వహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శంతన్‌రామరాజు, అంబాల శివ, యాలాద్రి, దారమల్ల రాము, సాయికుమార్, శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్, మోహన్‌రావు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## ఎమ్మెల్యేకు అతిధి అధ్యాపకుల వినతి



**మరిపెడ,జనవరి24,ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 132ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిధి అద్యాపకులుగా విద్యను బోధిస్తున్న 1940మంది తమను కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోని అభయహస్తం పథకంలో పెర్కొన్న విధంగా కన్సిడేట్ పేమెంట్ ఇచ్చి ఆటో రెన్యూవల్ చేయాలని కోరుతూ డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్‌కు బుధవారం మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అద్యాపకులు వినతిపత్రం అందజేశారు. సానుకులంగా స్పందించిన ఎమ్మెల్యే హామి అమలుకై తనవంతు కృషిచేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎం.వీరన్న, పి.రవి, కేదారి, వెంకటరెడ్డి, శ్రీనివాస్, పవన్ పాల్గొన్నారు.

## జాతీయ బాలికల దినోత్సవ అవగాహన సదస్సు



**మహబూబాబాద్, జనవరి24,ప్రభాతవార్త**

ప్రపంచ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటి కేంద్రంలోని భరోసా, షీటీమ్స్ కేంద్రాలను జూనియర్ సివిల్ జడ్జి మౌనిక బుధవారం సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసి మహిళలు, చిన్నపిల్లలపై జరిగే లైంగిక వేదింపులలో బాధ్యులకు వైద్యపరమైన మానసిక, న్యాయపరమైన సహాయాన్ని ఏవిధంగా అందిస్తున్నారనే విసయాన్ని అడిగి తెలుసుకున్నారు. లైంగిక వేదింపుల నేరాలలో నేరం రుజువైతే శిక్షలు పడిన తర్వాత వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అందించే నష్టపరిహారాన్ని పొందడంలో సహకరిస్తున్న విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భరోసా న్యాయ సహాయ న్యాయవాది సాహితి, సపోర్టు పర్సన్ జయశ్రీ, సఖి న్యాయవాది ఉషా, షీటీమ్ ఏఎస్సై రాజేశ్వరి, పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**మహబూబాబాద్‌రూరల్,జనవరి24,ప్రభాతవార్త**

వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమనిబందనలు పాటించి క్షేమంగా గమ్యానికి చేరుకోవాలని మహబూబాబాద్ రూరల్ ఎస్సై దిపికా రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జంగిలిగొండ క్రాస్ రోడ్డు వద్ద ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు వాహన పత్రాలను తమ వెంట తెచ్చుకోవాలన్నారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. ట్రాఫిక్ నిబంనదలు అతిక్రమిస్తే చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై రమేష్‌కుమార్, జంగిలిగొండ సర్పంచ్ యాకసాయిలు, పోలీస్‌సిబ్బంది హుస్సెన్, రాజు, యువకులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి బాలికల వసతిగృహానికి సొంత భవనం నిర్మించాలి

**కురవి,జనవరి24,ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని ఎస్సి బాలికల వసతి గృహానికి సొంత భవనం నిర్మించి ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా బుధవారం సంబందిత వినతిపత్రాన్ని తహశీల్దారు సునిల్‌రెడ్డికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సి బాలికల వసతి గృహానికి సొంత భవనం లేక అద్దే భవనంలోనే ఉండాల్సి వస్తుందన్నారు. నూతన ప్రభుత్వం హయాంలోనైనా సొంతభవనం నిర్మించి ఇవ్వాలని వారు కోరారు. ఆయన వెంట ఎస్ఎఫ్ఐ కురవి మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరెందర్, మురళి, నాయకులు గణేష్, మహేష్, వినయ్, ప్రణయ్, వెంకి తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలి




**మహబూబాబాద్‌రూరల్,జనవరి 24,ప్రభాతవార్త**

సమాజంలో ప్రతి ఒక్కరు బాల్యం నుండి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు అన్నారు. బుధవారం స్థానిక ఫాతిమా స్కూల్‌లో పర్యావరణ పరిరక్షణ-సుస్థిర జీవనశైలి అనే అంశంపై నిర్వహించిన ఒక రోజు వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవవైవిద్యం ఆవశ్యకతను అర్ధంచేసుకుంటూ పాఠశాలల ఎకో క్లబ్‌ల ద్వారా వివిధ కార్యక్రమాలు విస్తృత ప్రచారాన్ని నిర్వహించాలని సూచించారు. ఒకరోజు వర్క్‌షాప్‌లో జిల్లాలోని ఎంపిక చేయబడిన ప్రభుత్వ, కెజిబివి, మోడల్‌స్కూల్ తదితర పాఠశాలల నుండి 50మంది టీచర్లకు, 150మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిసి ప్రాజెక్ట్ అధికారి విద్యాసాగర్, జిల్లా కోఆర్డినేటర్ వి.గురునాధరావు, అప్పారావు, చంద్రశేఖర్‌ఆజాద్, ఫాతిమా స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఆరోగ్యమేరి తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్‌సేన జిల్లా మహిళా అధ్యక్షురాలిగా స్రవంతిమోహన్‌నాయక్



**మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జనవరి24,ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా సేవాలాల్‌సేన మహిళ విభాగం అధ్యక్షురాలిగా మండలంలోని సోమ్లతండాకు చెందిన భూక్య స్రవంతిమోహన్‌నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం జాతీయ కోర్‌కమిటీ సభ్యులు ధరావత్ మోతిలాల్‌నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేవాలాల్ వెంకన్ననాయక్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించిన జిల్లా కమిటీకి, రాష్ట్ర, జాతీయ నాయకులకు, మోతీలాల్‌నాయక్, సేవాలాల్‌వెంకన్ననాయక్, నందులాల్‌నాయక్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జాతి మనుగడ, జాతి శ్రేయస్సు కోసం మహిళా విభాగాన్ని బలోపేతం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్‌సేన జిల్లా అధ్యక్షుడు నందులాల్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాదావత్ రాంబాబునాయక్, జిల్లా అధికారి ప్రతినిధి సురేష్‌నాయక్, పట్టణ అద్యక్షుడు దిలీప్‌నాయక్, నరేందర్‌నాయక్, 6వ వార్డు అధ్యక్షుడు బోద సుమన్‌నాయక్, వివిధ మండలాల సేవాలాల్‌సేన అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



**మహబూబాబాద్, జనవరి24,ప్రభాతవార్త**

తెలంగాణ భవన నిర్మాణ కార్మికశాఖలో నమోదైన కార్మికుల పిల్లలకు ఎపిపిసి ట్రైనింగ్ వారు ఉచితంగా కెరీర్ గైడెన్స్, రెస్యూమ్ ప్రిపరేషన్‌పై బుధవారం స్థానిక డిగ్రీ కళాశాలలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా అసిస్టెంట్ లేబర్ ఆఫిసర్ ఓ.రమేష్, కళాశాల ప్రిన్సిపల్ డి.రాజులు మాట్లాడుతూ యువతలో నైపుణ్యం కొరతను తీర్చడం కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రొడక్టివిటి కౌన్సిల్ తెలంగాణ భవన నిర్మాణ కార్మికశాఖ ఆధ్వర్యంలో 41రకాల కంప్యూటర్ కోర్స్‌లను యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో ఉచితంగా శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఈ శిక్షణను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు మెరుగు పర్చుకోవాలన్నారు. అనంతరం 180మంది విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిపిసి ప్రాజెక్ట్ ఇంచార్జ్ డి.ప్రకాష్, ప్రొజెక్ట్ లీడ్స్ దాసరి రాజేంద్ర, మండవ వంశీకృష్ణ, పాల్గొన్నారు.

## పార్లమెంట్ లక్ష్యంగా బిఎస్పి శ్రేణులు పనిచేయాలి



**మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జనవరి24,ప్రభాతవార్త**

మహబూబాబాద్‌పార్లమెంట్ గెలుపే లక్ష్యంగా బిఎస్పి శ్రేణులు పనిచేయాలని బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందికంటి విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం జిల్లాలోని బిఎస్పి కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందుగా అంబేద్కర్, కాన్షిరాం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గతంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నుండి గెల్చిన అభ్యర్థులు కేవలం మనువాద సిద్దాంతంతో వారివారి పార్టీ నాయకులు చెప్పిన మాటలు వింటూ ప్రజలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. మహబూబాబాద్ గిరిజన జిల్లా అయినప్పటికీ గిరిజనుల భూములను లాక్కున్న చరిత్ర గత ప్రభుత్వాలకు ఉందన్నారు. పూలే, బి.ఆర్ అంబేద్కర్ సిద్దాంతం మానవత్వంతో కూడిన బిఎస్పికి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్, బానోత్ రవీందర్‌నాయక్, ఉపేందర్, ప్రసాద్‌రావు, విజయ్‌కాంత్, శివకుమార్, రఘు, మధు, ఏడు అసెంబ్లీ జిల్లాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



**నర్సింహులపేట, జనవరి 24, ప్రభాతవార్త**

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విఫ్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని ముంగిమడుగు శివారు ఆకేరువాగు ప్రాంతంలో నిర్మించిన చెక్‌డ్యాం గత వర్షాకాంలో కూలిపోవడంతో పరిశీలించిన అనంతరం అధికారులతో ఆయన మాట్లాడుతూ... .రైతుల యాసంగి పంటలు నష్టపోకుండా ఉండేందుగాను తాత్కాలిక మరమత్తుకు ఎస్టిమెట్ వేసి త్వరతగతిన పూర్తిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ సుదర్శన్,డిఈ రాజ్‌కుమార్, మాజీ జిల్లాపరిషత్ చైర్మెన్ మెర్గు సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు రాజశేఖర్, సర్పంచ్ శంకర్‌నాయక్, లింగారెడ్డి, ఉదయ్, ఖాన్, మల్లయ్య, సోమిరెడ్డి, నాయకులు రవి, రామకృష్ణ, సతీష్, అనిల్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ ఈకెవైసీ నమోదు చేసుకోవాలి

**నర్సింహులపేట,జనవరి 24, ప్రభాతవార్త**

నెలనెల రేషన్ లబ్దిపొందే రేషన్ కార్డులోని ప్రతి ఒక్కరు తప్పనిసరి ఈకెవైసీని నమోదు చేసుకోవాలని రేషన్‌డీలర్లసంఘం జిల్లా సంఘం బాద్యులు గుండాల బిక్షం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఈకెవైసికి ఈ నెల చివరివరకు గడువు విదించినందువలన గడువులోపు ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలని కోరుతూ మండల కేంద్రానికి చెందిన డీలర్లు ఇంటింటి ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రేషన్‌డీలర్లసంఘం మండల అధ్యక్షులు గడ్డి వెంకట్‌రెడ్డి,ప్రభాకర్,విజయ, ధర్మారెడ్డి,రాఘవులు శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఏకగ్రీవం

**పెద్దవంగర,జనవరి24,ప్రభాతవార్త**





తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాద్యాయ ఫెడరేషన్ పెద్దవంగర మండల నూతన కమిటీ ఏకగ్రీవం అయినట్లు జిల్లా కార్యదర్శి, మండల ఎన్నికల పరిశీలకులు ఎర్ర వెంకన్నలు బుధవారం ప్రకటించారు. పెద్దవంగర మండలశాఖ అధ్యక్షునిగా గుర్రం శేఖర్, ప్రధాన కార్యదర్శిగా చంద్రగిరి పభాకర్, ఉపాధ్యక్షులుగా తాళ్లూరి రాయలు, గంగారపు స్రవంతి, కోశాది. కారిగా అలువాల అజయ్‌కుమార్, కార్యదర్శులుగా కొయ్యడ సదయ్య, కాసమల్ల సైదమ్మ, జాలిగామ మాధవి, జిల్లా డెలిగేట్స్ కోట జనార్ధన్, మాటేటి రవికుమార్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా ధర్మారపు రమేష్‌లు ఎన్నికైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎర్ర వెంకన్న నూతనంగా ఏర్పాటైన కమిటికి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాద్యాయ సంక్షేమం కోసం, హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

## ప్రవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వకళాశాల మెరుగైన విద్యాబోధన

**గార్ల, జనవరి24 ప్రభాతవార్త:**

వేలవేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న పట్టణ ప్రాంతాల కళాశాలలకు తీసిపోని విధంగా గ్రామాలలోని సాధారణ విద్యార్థులను రూపాయి ఫీజులేకుండా ఉచితంగా ప్రభుత్వ కళాశాలలో చేర్చుకొని మెరుగైన విద్యను అందిస్తు ప్రతియేటా విద్యార్థులతో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నామని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రూపన్. గోవిందరావు అన్నారు. అడ్మిషన్ డ్రైవ్‌లో భాగంగా ప్రభుత్వ కళాశాలలో ప్రవేశం కోరకు మంగళవారం మండల పరిధి ముల్కనూరు, పెద్దకిష్టాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆయన అద్యాపక బృందంతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సమయాన్ని సద్వినియోగం చేసుకొని కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి 10వ తరగతి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు. తల్లిదండ్రులకు ఆర్థికంగా భారంవేయకుండా స్థానిక ప్రభుత్వ కళాశాలలో చేరాలని కోరారు. విద్యార్థులకు ప్రభుత్వ కళాశాల విద్య, విద్యార్థుల భవితవ్యంను, ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న వసతులు, నాణ్యమైన విద్యగూర్చి వివరించారు. విశాలమైన తరగతిగదులు, సైన్స్ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం, అదునాతనమైన పరికరాలతో ప్రయోగశాలలు, విద్యతో పాటు పోటిపరీక్షలకు కావల్సిన మెటీరియల్స్ కలిగిన గ్రంధాలయం, సూవిశాలమైన ఆటస్థల ంలో మానసిక ఉల్లాసం కోసం క్రీఢలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ కళాశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచితవిద్యను అనుభవజ్ఞులైన అద్యాపకులతో అంకిత భావంతో విద్యాబోధన అందించడమే కాక, జాతీయసేవా పథకం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం, ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి విద్యార్థులకు స్కాలర్‌షిప్ సౌకర్యం ఉందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళావాల అద్యాపకులు బానోత్ జోగ్యా, వేముల రవీందర్, డాక్టర్ యు శ్రీనివాస్, జి.రాంబాబు, జి.సుజాత, తదితరులున్నారు.

# తొర్రూరు వార్త

## ముఖ్యమంత్రి సలహాదారుడిగా నియామకమైన వేం నరేందర్‌రెడ్డిని కలిసిన నాయకులు

**నెల్లికుదురు, జనవరి 24, ప్రభాతవార్త**



తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి ప్రభుత్వ సలహాదారుడిగా నియామకమైన మహాబాద్ జిల్లావాసి,మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డిని నెల్లికుదురు మండలానికి చెందిన పలువురు కాంగ్రేస్ నాయకులు హైద్రాబాద్‌లోని ఆయన స్వగృహంలో మర్యాధ పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాన్ని అందచేసి, శుభాకాంక్షలు తెలిపినట్లు డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,జిల్లా నాయకులు రంజిత్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,ఇట్టి దేవేందర్‌రెడ్డి,పెరుమాండ్ల మల్లేషం,వెంకట్‌రెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ రావుల సతీష్,ఆకుతోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫాం పంటసాగుతో అధిక లాభాలు

**నర్సింహులపేట, జనవరి 24, ప్రభాతవార్త**



రైతులు ఆయిల్‌ఫాం పంటసాగుతో అధిక లాభాలు పొందవచ్చునని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో అయిల్‌ఫాం సాగు చేస్తున్న రైతులు పంట క్షేత్రాలను మండలంలోని వివిద గ్రామాల రైతులకు పంటల సాగుపై అవగాహాణ కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆయిల్‌ఫాం సాగుతో కోతులు,చీడ,పీడల తెగుళ్ళ సమస్య ఉండదని ఈ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇరిగేషన్ జనరల్ మేనేజర్ భవాణి ప్రసాద్,మండల ఏఓ రామకృష్ణ ,రైతులు సోమిరెడ్డి,లచ్చిరెడ్డి,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆస్థినష్టం వాటిల్లకుండా రోడ్డు నిర్మాణం చేపట్టాలి

**గార్ల, జనవరి24 ప్రభాతవార్త:**

గార్ల, డోర్నకల్ రోడ్‌మార్గం మద్యలో రైల్వేగేటు వద్ద ప్రజల ఆస్థులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా రోడ్డు నిర్మాణం చేపట్టాలని గుంటి శ్రీను, బాణోత్ లాలు కోరరాఉ. రైల్వేబ్రిడ్జి నుండి ఆర్అండ్‌బి రోడ్డు పనుల సర్వేలను వెంటనే ఆపాలని బుద్దారం తండా భూనిర్వాసిత కుటుంబాలు మండల కేంద్రంలో తహశీల్దార్, ఎంపిడిఓ స్వాతిబిందు, రవీందర్,లకు వినతి పత్రాలు అందించి కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు తండా సమీపంలో గత 5సంవత్సరాల క్రితం ఇండ్ల స్థలాలను ఖరీదుచేసి ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నామన్నారు. రైల్వేబ్రిడ్జికి అనుసందానంగా రోడ్డు నిర్మాణం చేపడితే ఇంటి ఆస్థులను కోల్పోతామని ఆవేధన వ్యక్తం చేశారు. గతంలో చేపట్టిన సర్వేల ప్రకారం రోడ్డు



నిర్మాణం చేపట్టి పేదల ఆస్థులకు నష్టం వాటిల్లకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వినతి పత్రం అందించిన వారిలో నాగేశ్వరరావు, లచ్చయ్య, యేసు, అలివేలు, పద్మ, కోటమ్మ, బాసు, తదితరులున్నారు.

## రవిచంద్ర ట్రస్టు ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

**ఇనుగుర్తి,జనవరి 24, ప్రభాతవార్త**

ఇనుగుర్తి మండలవాసి,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర 59వ జన్మధినంను పురష్కరించుకుని మండలంలోని చిన్ననాగారం గ్రామంలో బుధవారం పుట్టిన రోజువేడుకను నిర్వహించి,గ్రామంలోని నిరుపేదలకు పండ్లు,బట్టలను రవిచంద్ర ట్రస్టు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వద్దిరాజు పెద్దవెంకన్న,బైరు అశోక్,బైరు శ్రీనివాస్, సతీష్, వెంకటేశ్వర్లు,సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# ముందుకు సాగని కల్వర్టు పనులు

## వాహనదారులకు తప్పని ఇబ్బందులు

**గూడూరు, జనవరి 24, ప్రభాతవార్త**

ఈ మధ్య కాలంలో ప్రభుత్వ అభివృద్ధి పనుల్లో జాప్యం షరామామూలైపోయింది. పని పూర్తయినప్పుడే లెక్క అన్నట్లుగా అటు నిర్మాణ భాధ్యులు, ఇటు అధికారులు వ్యవహరిస్తున్నారు. అంతిమంగా ఏ ప్రజల ప్రయోజనాలకొరకైతే పాలకులు పని చేస్తున్నారో ఆ ప్రజలకే ఇబ్బందులు తప్పడం లేదు. ఎవరికి తప్పినా తమకు తిప్పలు దప్పదులే అనుకుంటా ప్రజలు మాత్రం రాజీ ధోరణిలో రోజులు వెళ్లదీస్తున్నారు. చేపట్టిన పనుల్లో వేగాన్ని క్రమంగా తగ్గిస్తూ చివరి దశలో వాటిని పూర్తి చేయడంలో చేస్తున్న కాలయాపన ప్రజలను ఒకోసారి అసహనానికి గురిచేస్తుందంటే అతిశయోక్తి ఎంతమాత్రం కాదు. ఇలాంటి పనుల్లో ఇదొకటిగా చెప్పుకోవచ్చు. మండలంలోని మచ్చర్ల సమీపంలో పాతమచ్చర్లకు వెళ్లే రహదారిపై నిర్మిస్తున్న బాక్స్ కల్వర్టు నిర్మాణం చివరికి అంకానికి చేరగా గత కొంత కాలంగా పనులు ముందుకు సాగకుండా నిలిచిపోయాయి. గూడూరు-మహబూబాబాద్ జాతీయ రహదారి నుండి మచ్చర్ల మీదుగా మట్టెవాడకు వెళ్లే ప్రధాన రహదారిని కలుపుతూ ఈ రహదారి ఉంది. మచ్చర్ల తర్వాత మార్గమధ్యంలో పాతమచ్చర్ల శివారులోని ఎర్రరంగాయచెరువు అలుగు నీటి



కాలువ వెళ్లే చోట బాక్స్ కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టారు. గత ఆర్థిక సంవత్సరం (2022-23)లో ఎఫ్‌డిఆర్ కింద రూ.53 లక్షల అంచనా వ్యయంతో ఈ బాక్స్‌కల్వర్టు నిర్మాణం మంజూరైంది. ఈ పనిని చేపట్టిన కాంట్రాక్టర్ తొలుత వేగంగానే పనులు కొనసాగించి మొత్తానికి కల్వర్టు నిర్మాణాన్ని పూర్తి చేసాడు. అయితే దీనికి రెండువైపుల రోడ్డుకు సిసి అప్రోచ్ చేయాల్సి ఉండగా ఆ పనులు జరగడం లేదు. దీంతో నిర్మాణం ప్రారంభించినపుడు ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డే ఇప్పటికీ వాహనాలకు దిక్కుగా ఉంటోంది. రోడ్డు కనెక్టివిటీ లేక కల్వర్టు అలంకారప్రాయంగా ఉంటోంది. ఆ పనులు ఎప్పుడు పూర్తి చేస్తారో...కల్వర్టు సౌకర్యాన్ని ప్రజలకు ఎప్పుడు అందుబాటులోకి తెస్తారో తెలియని పరిస్థితి ఉంది. ఇప్పటికైనా అధికారులు నిలిచిపోయిన నిర్మాణ పనులపై ధృష్టి సారించి త్వరగా పూర్తి చేయించే దిశగా చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. అయితే బిల్లుల చెల్లింపుల్లో జాప్యం వల్ల పనులు మందుకు సాగడం లేదని సంబంధింత ఇంజనీరింగ్ అధికారులు చెప్పడం కొసమెరుపు..!




## మండల అభివృద్ధికి సహకరించాలి

**గూడూరు, జనవరి 24, ప్రభాతవార్త**



ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గూడూరు మండల సమగ్ర అభివృద్ధికి సహకరించాలని గూడూరు శివారు వడ్డెరిగూడెం ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఒర్సు భిక్షమయ్య టిపిసిసి ఉపాధ్యక్షులు వేం నరేందర్‌రెడ్డికి విజ్ఞప్తి చేసారు. వేం నరేందర్‌రెడ్డి ఇటీవల ప్రభుత్వ సలహాదారుగా నియమాకమైన సందర్భంగా భిక్షమయ్య హైదరాబాద్‌లోని ఆయన నివాసగృహంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరేందర్‌రెడ్డి ప్రభుత్వ సలహాదారుగా నియామకమవడం మానుకోట నియోజకవర్గ ప్రజల అధృష్టమన్నారు. గతంలో మానుకోట ఎమ్మెల్యేగా పని చేసిన నరేందర్‌రెడ్డికి ఈ ప్రాంత సమస్యలన్నింటిపైనా అవగాహన ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు.

## విహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శిగా తిరుపతి

**గూడూరు, జనవరి 24, ప్రభాతవార్త**



వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా గూడూరుకు చెందిన రుద్ర తిరుపతి నియామకమయ్యారు. ఈమేరకు బుధవారం మానుకోట జిల్లా కేంద్రంలో నిర్వహించిన విహెచ్‌పిఎస్ జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు చలగోల వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో ఈ నియామక ప్రక్రియ చేపట్టినట్లు తిరుపతి తెలిపారు. గత కొన్న సంవత్సరాలుగా విహెచ్‌పిఎస్ మండల భాధ్యుడిగా వికలాంగుల సమస్యలపై పని చేసినందుకు గుర్తింపుగా తనను జిల్లా కార్యదర్శిగా నియమించారని, అలాగే మండల ఇంచార్జి భాధ్యతలు కూడా అప్పగించారని తెలిపారు. తమ నియామకానికి సహకరించిన వారికి తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపి రవిచంద్రను కలిసిన మున్నూరుకాపు నాయకులు

**కేసముద్రం, జనవరి 24, ప్రభాతవార్త**

రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర జన్మదినం సందర్భంగా కేసముద్రం మండలానికి చెందిన మున్నూరుకాపు సంఘం నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు మున్నూరుకాపు సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు చందా గోపి ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం తరలివెళ్లి ఎంపి రవిచంద్రను ఆయన స్వగృహంలో కలిసారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కముటం స్వామి, ఆకుల సుధాకర్, పాల శ్రీనివాస్, నూకల వెంకటేశ్వర్లు, సాంకేతిక విభాగం అధ్యక్షులు పిన్ని రాము, గుండు దామోదర్, ఆరుద్రపు శ్రీనివాస్ పాల్గొన్నారు.



## యువకుడు ఆత్మహత్య

**కేసముద్రంరూరల్, జనవరి24, ప్రభాతవార్త**



మండలంలోని కాట్రపల్లికి చెందిన తూల్ల ప్రశాంత్(21) అనే యువకుడు బుధవారం గ్రామ శివారులోని బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే గత కొంత కాలంగా మతి స్థిమితం లేని పరిస్థితిలో యువకుడు ఈ ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. కాగా మృతుడి తండ్రి యాకాంబ్రం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్ఐ వంశీధర్ తెలిపారు.

## ఓటర్స్‌డేను విజయవంతం చేయాలి

**గూడూరు, జనవరి 24, ప్రభాతవార్త**

ఈనెల 25న మండలంలో జాతీయ ఓటర్స్‌డేను విజయవంతం చేయాలని తహసిల్దార్ అశోక్‌కుమార్ కోరారు. ఈమేరకు తహసిల్ కార్యాలయంలో బుధవారం సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన తహసిల్దార్ పలు సూచనలు చేసారు. ఓటర్స్‌డే సందర్భంగా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ముగ్గుల పోటీలు నిర్వహించి సీనియర్ ఓటర్లను, కొత్తగా ఓటు నమోదు చేసుకున్న యువకులను సన్మానించాలని, ఓటరు ప్రతిజ్ఞలు చేయించాలని కోరారు. ఈ సందర్భంగా ఫోటోలు తీసి ఎలక్షన్ సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిటి కోమల, ఆర్ఐ మల్లయ్య, ఎఎస్ఓ సుమలత తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సభకు తరలిరావాలి

***గంగారం, జనవరి 24, ప్రభాతవార్త***

ఈనెల 25న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ సభకు మండలంలోని బూత్ కమిటీ అధ్యక్షులు, బూత్ ఎన్‌రోలర్‌లు తరలి రవాలని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు కోరారు. ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జునఖర్గే ఈ సభలో పాల్గొననున్నారని, బూత్ అధ్యక్షులు లేదా ఎన్‌రోలర్లు ఈనెల 25న ఉదయం 8 గంటల కల్లా కొత్తగూడ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం వద్దకు చేరుకోవాలని కోరారు. అక్కడి నుండి హైదరాబాద్ వెళ్లుటకు బస్సు సౌకర్య ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మిగితా నాయకులు ఎవరు వచ్చినా వారి స్వంత వాహనాల్లో తరలి రావాలని కోరారు.

## ఆర్టీసి బస్సు ఢీ.. గుర్తు తెలియని వ్యక్తి మృతి

**నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త**

మండలంలోని మహేశ్వరం, లక్నెపల్లి గ్రామాల మధ్య ప్రధాన రోడ్డుపై జరిగిన ప్రమాదంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. నర్సంపేట నుంచి వరంగల్ వైపు వెళుతున్న ఆర్టీసి బస్సు రోడ్డుపైనుంచి నడిచి వెళుతున్న వ్యక్తిని డీకొట్టింది. దీంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటన స్థలాన్ని నర్సంపేట పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా మృతుని వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

## వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన నాయిని రాజేందర్‌రెడ్డి



**ప్రభాతవార్త- సుబేదారి:**

హన్మకొండ 7వ డివిజన్‌లోని కంచరకుంటలో 65లక్షల రూపాయల నిధులతో అంతర్గత సీసీ రోడ్లు అభివృద్ధి కార్యక్రమాలకు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి స్థానిక 7వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్‌లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ 7వ డివిజన్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం నాకు చాలా సంతోషకరమని, అలాగే డివిజన్లో అనేక రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని, డివిజన్ అభివృద్ధికి ఏకైక లక్ష్యమని, 7వ డివిజన్‌ని ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ మహ్మామ్మద్ అజీజ్‌ఖాన్, ఎంపి ఆనంద్, బొజ్జ సమ్మయ్యయాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్‌యాదవ్, మంద రాకేష్, నాగసోమేశ్వర్‌రావు, దినేష్, తోట పవన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతర బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సిపి

మొదటి పేజీ తరువాయి

అమ్మవార్ల గద్దెల వద్ద పోలీస్ కమీషనర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జాతర సంబంధించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ కమీషనర్ పరిశీలించడంతో పాటు వాహన పార్కింగ్, క్యూలైన్లు, పోలీస్ సిబ్బంది వసతులకు కంట్రోల్ రూం ఏర్పాట్లపై పోలీస్ కమీషనర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**గూడెప్పాడు రోడ్డును పరిశీలించిన సీపీ....**

మేడారం జాతర పురస్కరించుకొని గూడెప్పాడు మీదుగా కొనసాగే వాహనాల రాక పోకలను ఎలాంటి అంతరాయము కలగ కుండా తీసుకో వాల్సి న ముందస్తు చర్యలపై పోలీస్ కమీషనర్ పోలీస్ అధి కారు లతో పాటు ట్రైనీ ఐపీఎస్ శుభం నాగ్‌కు సూచనలు, సలహాలను అంద జేశారు.

**బాధితులకు సత్వరమే న్యాయం చేయాలి....**

పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదులు అందజేసే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు సత్వర న్యాయం చేయాలని పోలీస్ కమీషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమీషనర్ బుధవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా రిసెప్షన్, కమాండ్ కంట్రోల్‌రూంతో స్టేషన్‌లోని వివిధ విభాగాల్లో అధికారులు సిబ్బంది పనితీరును పోలీస్ కమీష



నర్ ఆరా తీయ డంతో పాటు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ శుభంనాగ్, ఆత్మకూరు ఇన్స్‌పెక్టర్ రవిరాజ్, ఎంఆర్వో జగన్‌మోహన్, ఈవో శేషగిరి, అధి కారులు పాల్గొన్నారు.

# ఇక్కడ ఎక్సైజ్ శాఖ ఉందా?

## -లేకుంటే జిల్లా అధికారులు చర్యలు తీసుకోరా?

*పరకాల, జనవరి 24, (ప్రభాతవార్త)*



పరకాలలో ఎక్సైజ్‌శాఖ వింత లీలలు, బడికి, గుడికి దూరంగా మద్యం షాపులకు అనుమతి ఇవ్వా ల్సింది. ఆయన ఎక్సైజ్ అధి కారులు లంచాలకు మరిగి అవినీతి అను మతులు ఇచ్చారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్, ఎమ్మెస్ ఎఫ్ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ప్రశాంత్‌లు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ సూపరిండెంట్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏకు శంకర్ మాట్లాడుతూ పరకాల పట్టణంలోని భూపాలపల్లి రోడ్డులో కనకదుర్గమ్మ గుడి ప్రాంతంలో వైన్‌షాపుకు ఎక్సైజ్‌శాఖ అనుమతులు ఇచ్చిందన్నారు. పలుమార్లు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఆ ప్రాంతంలో మద్యం ప్రియులతో మహిళలు ఇబ్బందులు పడుతున్నందున మద్యం దుకాణాన్ని తరలించాలని కోరారు. ఈ విషయమై ఉన్నతాధి కారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. రాత్రి సమయంలో ఒంటరిగా బయటకు వెళ్ళే పరిస్థితులే లేవన్నారు. రోడ్డుపైనసే మద్యం షాపులను ఏర్పాటు చేయడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసు కుంటు న్నాయని, బహిరంగం గానే మలవిసర్జన చేయడంతో ఆ దారి గుండా వెళ్లేందుకు మహిళలు జంకుతున్నారని చెప్పారు. దీంతో పరిసరాలన్ని కంపుకొట్టడంతో ముక్కు మూసుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు.

# మహిళ విద్యావంతురాలు అయితే కుటుంబం అంతా అభివృద్ధి చెందుతుంది

## -ఘనంగా ప్రపంచ బాలికల దినోత్సవం

## -జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్

*మహబూబాబాద్,జనవరి24,(ప్రభాతవార్త)*

ఒక మహిళ విద్యావంతురాలు అయితే ఆ కుటుంబం అంతా ఆర్థికంగా అభివృద్ధి చెందు తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్ తెలిపారు. బుధవారం ప్రపంచ బాలికల దినోత్స వాన్ని పురస్క రించుకొని ఐడిఓసిలో ఘనంగా వేడుకలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠ శాలల్లో పదొవ తరగతి విద్యార్థుల పరీక్షా ఫలితాల శాతాన్ని పెంపొందించుటకై సంబందిత కర పత్రాలను, పోస్టర్‌లను, బ్యానర్లను ఆవిష్క రించారు. అనంతరం జిల్లా అధనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యను అభ్యసించడం



ద్వారానే వ్యక్తిత్వం వికసిస్తుందని, ఉన్నతంగా రాణించగలుగుతారన్నారు. నేటి సాంకేతిక యుగంలో విద్యార్థులు కూడా సాంకేతిక విద్యలో రాణిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ పోటీ ప్రపంచంలో విద్యతో ఏదైనా సాధించ వచ్చన్నారు. బాల్య వివాహాలు అంతరించి పోతున్నాయని మహిళలందరు వ్యక్తిత్వ వికాసంతో విలసిల్లుతూ సమాజంలో వెలుగొందు తున్నారన్నారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి అశోక్ మాట్లాడుతూ గత పది సంవత్స రాలుగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నిర్వహించి ఉచిత ప్రేరణ సదస్సులో భాగంగా 10వ తరగతి విద్యార్థుల పరీక్ష ఫలితాలను పెంపొందించుట కొరకు పరీక్షల్లో విజయం సాధించాలంటే అనే అంశంపై ఉచితంగా ప్రేరణ సదస్సులు సైకాలజిస్ట్ సంఘం సహ కారంతో నిర్వహించామన్నారు. పూర్తి వివ రాలకు 9989310141నెంబర్‌ను సంప్ర దించాల న్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈవో రమా దేవి, డిప్యూటి సీఈవో నర్మద, డిఎంహెచ్వో అంబ రీష, సిడిపివో శిరీష, సఖి సెంటర్ నిర్వహ కురాలు శ్రావణి, చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ డేవిడ్, ఎలియా, విజయ్‌కుమారి, విద్యార్ధిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యూనివర్శిటీ స్థల పరిశీలన చేసిన

## గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా.ఏ.శరత్

*ములుగు, జనవరి 24, (ప్రభాతవార్త) :*



ములుగు జిల్లా కేంద్రంలోని ప్రేమ్ నగర్ సమీపంలో గిరిజన విశ్వ విద్యా లయం స్థల పరి శీలన గిరిజన సంక్షేమ శాఖ కార్య దర్శి డా.ఏ.శరత్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డా.ఏ.శరత్ డిప్యూటీ రిజిస్ట్రార్ (ఎస్టేట్) అభిషేక్ కుమార్, రిజిస్ట్రార్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ దేవీప్రసాద్ నిగమ్ లతో కలిసి బుధవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ అంకిత్ జిల్లా కేంద్రంలో దేశంలోనే ప్రతి ష్ఠాత్మకమైన గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సంబంధించిన మ్యాపును అధికారులు చూపించారు. ఈ సందర్భంగా కార్యదర్శి డా. శరత్ మాట్లా డుతూ గిరిజన యూనివర్శిటీ కోసం మొత్తం 337 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగిందని, సంబంధిత స్థలాన్ని రెవెన్యూ అధికారులు ట్రైబల్ వెల్ఫేర్ శాఖకు బదలాయింపు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తాత్కాలిక తరగతుల నిర్వహణ కోసం ములుగు మండలంలోని ట్రైబల్ యూత్ ట్రైనింగ్ సెంటర్ జాకారంలో తరగతులను ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ కళ్యాణ్ రెడ్డి, ఆర్‌డిఓ కే. సత్యపాల్ రెడ్డి, ఏఈ సిపిడబ్ల్యుడి జె. నవీన్, ములుగు తహసీల్దార్ విజయ భాస్కర్, సర్వేయర్ పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్న 9141మంది విద్యార్థులు

మొదటి పేజీ తరువాయి

ఈ పరీక్షలకు 18సెంటర్లను కేటాయించినట్లు తెలిపారు. పర్యవేక్షకులను, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్షలకోసం విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ బస్సులు





అందుబాటులో ఉండాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఐఈఓ శ్రీనివాస్, డీఈవో రాము, మున్సి పల్ కమిషనర్ చంద్రమౌళి, ఆర్టీసీ డిపో మేనేజర్ వి.జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కార్మిక కుటుంబాల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం

మొదటి పేజీ తరువాయి

రైల్వే కార్మికుల కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు వారి సంక్షేమానికి పలు కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని కాజీపేట రైల్వే స్టేషన్‌ను 20 కోట్ల రూపాయల నిధులతో అమృతభారత్ అభివృద్ధి పనులు చేపట్టినట్లు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. బుధవారం కాజీపేట రైల్వే స్టేషన్‌లో నూతనంగా నిర్మించిన వైద్యశాలలో జీఎం ప్రారంభించారు. అనంతరం కాజీపేట స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మేనేజర్ అరుణ్‌కుమార్ జేయిన్ మాట్లాడుతూ దక్షిణమధ్య రైల్వే స్టేషన్లలో కాజీపేట జంక్షన్ మొదటి స్థానంలో ఉందని అనేక మంది కార్మికులు ఇక్కడ పనిచేస్తున్నారని వారి కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించడం కోసం కేంద్ర ప్రభుత్వం వైద్యశాలను కాజీపేటలో నిర్మించిందని జీఎం అన్నారు. రైల్వే స్టేషన్‌ల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడం కోసం పలు చర్యలు చేపడుతున్నట్లు జీఎం





అన్నారు. అనేక రక్షాలతో పాటు వివిధ దేశాలకు పోవుటకు కాజీపేట రైల్వేజంక్షన్ ఒక కూడలి అని పలు ప్రాంతాల రైళ్లు ఇక్కడి నుండి పాస్ అవుతాయని కాజీపేటకు ఒక చారిత్రాత్మకమైన ప్రాధాన్యత ఉందని దీని అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని జీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, కాజీపేట పోలీస్ అధికారులు, రైల్వే కార్మికులు వారి కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.